వ్యర్థమైనప్పుడుగాని దండోపాయము నుపయోగింపఁజనదు. ఒకవేళ జయమే సిద్ధించు ననుకొనుఁడు. అప్పుడు మాత్రము మనకు లాభము కల్గునని యా మీతలంపు? ఎందఱు సుందరీ మణులు విధవలై పోవుదురు? ఎందఱు మహాయోధులు నశింతురు? ఎన్ని క్షామములు సంభవించును? ఎన్నియూఱులకుఁ గష్టనష్టములు కల్గును? కావున నెన్నివిధములం జూచినను యుద్ధములకుంబోవుట మనకుఁ గార్యముకాదు'

ఆ యిరువురును మఱి మాట్లాడలేదు. కొంతసేపూరకుండిరి.

రామ:- అవును. అయిదుకోట్ల రూపాయిల సైనను కోరకున్నచో మనయుద్ధపు ఖర్చులు బొత్తుగాఁ జాలవు. ఇఁక దేశము మాటపేరేగాని వారు మనకిచ్చినదేలేదు. అది యంతయు నిదివఱకు మనచే జయింపఁబడినదే. జయింపఁబడిన రాజ్యమునే మరల మనకు నిత్తురఁట!

చక్రధ:-ఇందు రాచూరు పానగల్లు మొదలగు మనపూర్వ దుర్గములు మాత్రమే చేరియున్నవి. ఇవి యిదివఱకే మనక్రిందనున్నవి. వీరిత్తుమన్న ప్రదేశమునకంతటికిని గలిసి వత్సరమునకు నాల్గులక్షల రూపాయలేని శిస్తుగాదు. అందు మూఁడువంతులు మనపూర్వపు ప్రదేశముల మీఁదనే వచ్చును. ఇఁక నొక లక్షరూపాయాలువచ్చు దానినా వారిచ్చునది?

వేంక:-బహుశః వారిఁది మనకు దానము చేయుచున్నట్లు భావించుచున్నారు గాఁబోలు.

చక్ర:-అట్లేయున్నది.

రామ:-బీజపూరు గోల్కొండలనుండి చీల్చి గోవా, తలికోట, బీజపూరు, కోవిలకొండ, రాజుకొండ, కమ్మంమెట్టులవఱకు నున్న ఖండమును గోరిన సరిగానుండును.

చక్ర:-అవును.

తిరుమ:-మఱియొక అంశము జ్ఞా స్తికి వచ్చినది. గోల్కొండ నవాబు కూతురు నూర్జహాను, మన ప్రధానసైన్యాధి కారులలో నొకఁడయిన ప్రతాపసింగుని మోహించినది. ఆపెను మఱియొక తురుష్క యావనునికీయుట కామె తండ్రి యుద్యోగించు చున్నాఁడట. ఆమె నితనికిచ్చుటకును ఆమె కోరికను భంగము చేయకుండుటకును మనము కోర వలసియున్నది.

చక్ర:-అగునతఁడు విశ్వాసపాత్రుఁడగు వాఁడు. దేశహితైకాభి లాషి. అట్టివానికీ సాయమును చేయవలసినదే. మఱి యదియునుంగాక తురుష్కుల కన్నియలను మనవారు మ్లేచ్ఛులనియు నంటినం బాపము వచ్చుననియుఁ దలంచి ఢిల్లీ పాదుషా లెందఱు తమకన్న కూతుంర్డ నీయ నుద్య మించినను, అంగీకరించిన వారుకారు. మనమిప్పుడే నూతన మార్గమును ద్రొక్కవలయును.

వేంక:-అవును. నూతన సంస్కరణలుచేసి హిందూ సామ్రాజ్యమును భిన్నభిన్నములయి శకలములుగాకుండ బంధించి యుంచవలసిన కాలము వచ్చినది. హిందువులు మహమ్మదీయులు పరస్పర విరోధముతో నున్నంతకాలము మన మెన్ని విధములం జింతించినను భరతఖండమున కవిచ్ఛిన్నమగు నేకజాతీయభావ ముత్పన్నము కాఁజాలదు.

రామ:-హిందువులయు మహమ్మదీయులయుఁ బరస్పర వైషమ్యముల మూలముననే హిందూ దేశము దోపిడులకును, రక్తపాతములకును మూలమగుచున్నది. స్వభావ సిద్ధముగా హిందువులకుఁ బరమత ద్వేషమును, వారిని హింసింపఁ జూచుటయు లేకున్నను మహమ్మదీయులంజూచి వీరుకూడ నేర్చుకొనుచున్నారు. గత యుద్ధములలో మన సైనికులధిపతుల యుపేక్షచేతఁ గొన్నియకార్యములను మహమ్మదీయులకుం గావించియున్నారు. అట్టివానిని నిరోధించుట మనకుం గర్తవ్యము.

ఆ యీ యంశము లన్నియు రేపు సభలోఁ జర్చించి మన సేనానాయకులయుఁ దదితర లోకముయొక్కయు నను మతిం గైకొందము.

ముప్పదిరెండవ ప్రకరణము

నూర్జహాను

స్వాభావికముగా వినిర్మలమై నీలకాంతులను గ్రమ్ము చుండు నాకసమిపుడు సంజయతిక్రమింపఁగా వ్యాపించుచున్న చీకట్లచే నల్లముఖమల్ గుడ్డవలెఁ బ్రకాశించుచుండెను. కాలపుంజిత్రకారుఁడా గామి రాజ హృదయ రంజనార్థంబు చిత్రించిన చిత్ర విచిత్ర కుసుమంబులోయన, ఆకసపుందివాసి యందు నక్షత్రములు మనోహరములై వెలయుచుండెను. ఇట్టియెడఁ దురకనవాబుల యుద్ధశిబిరములలో నొక్కయెడ నొకదివ్య సుందరి కూర్చుండియుండెను. ఆమె కూర్చుండి యున్న ఆ శిబిరము గోల్కొండనవాబు నంతఃపుర విహార మందిరము. ఆమె మొగము సౌందర్యవిలాసమునకును, సిరికిని దావు. ఆమె కనులు నల్లనై అతిమనోహరములై పొడవుగా నుండెను.

ఆమె దేనినో యోజించుచున్నట్లుండెను. ఆమెముఖము కృశించియుండెను. తనువును గృశించియుండెను. ఆమె ముఖ మునుండి వెచ్చని నిట్టూర్పు లప్పుడప్పుడు వచ్చుచుండెను. ఆమె కచ్చటఁ జీకాకుగా నుండినట్లుండెను. ఆమె వాల్గను

లను జాపల్య మలంకరించుచుండెను. ఆమె యిటు నటుఁ జూచుచుండెను. ఆసుందర విగ్రహ మెవరికొఱకో యెదురు చూచుచున్నట్లున్నది. ఆమె యే గోల్కొండ నవాబుకూతురు నూర్జహాను.

అంతలో నచ్చటికి మఱియొకసుందరి వచ్చెను. ఆమె చెలికత్తియ. ఆమె యందు నూర్జహానునకుం బ్రీతివిస్తారము. ఆమెయు నూర్జహానుం బ్రేమించెను. ఆమె తనశీతలహస్తమును నూర్జహాను కరమున నుంచి తాకి చూచెను. అది వెచ్చగా నుండెను. ఆమె యిట్లనెను.

చెలి:- అమ్మా! నూర్జహానూ! నీకీ జ్వరము ప్రతిదినము హెచ్చుచున్నది గాని తగ్గుటలేదు. ముఖపద్మము వాఁడినది. నానాటికి దేహము కృశించిపోవుచున్నది. కనులు లోనికింబోవుచున్నవి. నిన్నుజూచిన భయమెత్తుచున్నది. తండ్రిగారు నీమీఁది ప్రేమచేతనేకదా నిన్నువిడిచి రాలేక యుద్ధమునకు నిన్నుగూడఁ దీసికొనివచ్చినారు? నాకిది సామాన్యమగు జ్వరమువలెఁ దోఁచుటలేదు. జ్వరము నీ కెన్నిసార్లు రాలేదు? ఒకటి రెండు దినములకంటె హెచ్చు దినము లుండునదికాదు. అదియునుంగాక నీ మన సెప్పుడును విచారమగ్నమై యేదో యాలోచించుచున్నట్లుండును. దానికిం గారణమేమి? మీతల్లిదండ్రు లనవరతముం జింతిలుచున్నారు. ఎంతమంది వైద్యు లెన్ని చికిత్సలంజేసి

నను వ్యాధి నానాఁటికి హెచ్చుచున్నది కాని తగ్గుటలేదు. ఇదియంతయుఁ జూడ నీకిది యేదేని చింతవలనం గల్గినదని తోఁచుచున్నది. వలయునేని ప్రాణములంగూడ నీ కొఱ కీయ సిద్ధముగానున్న మావంటి చెలులకుఁ గారణమేమో నివేదింపరాదా? అడుగవలయునని చూచితినిగాని సమయము చిక్కినదికాదు. అంతయు నివేదింపుము. మావంటి చెలికత్తెలయెడ దాచినఁ బ్రయోజనము కలుగదు.

నల్లరేకుల చక్కందనము నెక సక్కెము లాడుచున్న యామెకన్నుల బాష్పములుగ్రమ్మెను. ముత్యములుధారగాఁ గురియుచున్నవోయన నవి బిందువులుగా భూమిమీఁదఁ బడుచుండెను. ఒక నిట్టూర్పు వెడలెను.

'చెలీ! నేను నీకడ నేమేని దాఁచి యెఱుఁగుదునా?'

'నేఁటివఱకును లేదు. కాని యిది యొకటిమాత్రము'

'అవును. నిశ్చయముగా నాకోర్కె చెప్పఁదగినదికాదు. అది చెప్పి ప్రయోజనములేదు. అది నాకీ జన్మమధ్యమునఁ దీరునదికాదు. రిత్తకోరికలంజెప్పి నిన్ను గష్టపఱచుటేలయని భావించి యూరకుంటిని'

'చెలీ! అట్లనకుము. నా యావచ్ఛక్తిని వినియోగించి చూచెదను. ప్రయత్నించినచో సాధ్యపడని దేదియులేదు. అంతచేతగాని దానవైన నీతోఁగూడ దుఃఖమును సమముగాఁ బంచుకొని నైన ననుభవింతును'

'వృథా నిన్నాయాసపెట్టి దుఃఖపెట్టుట నాకిష్టము లేదు. కాదు కూడదు గట్టిగాఁజెప్పుమన్నచోఁ జెప్పెదను'

'నీకు సందేహింపఁ బనిలేదు. వచింపుము. చెలికత్తెలకు సుఖదుఃఖములలోఁ బాలు వహింపకున్కి ధర్మముకాదు. నా యోపినంత సాయము నీకుఁజేసెదను. నావలనంగాక యున్నచోఁ బదంపడి విచారింతము'

కొంచెము సేపువఱకు నూర్జహాను మాట్లాడలేదు. ఆమె యేదియో యోజించుచుండెను. ఆమె ముఖమున మందహాస మస్ఫుటముగా నంకురించెను. అది విచారపరీవృతమై మంటిచేఁ గప్పఁబడిన మణివలె ప్రకాశించుచుండెను. ఎట్టకేల కా ముఖమునుండి ముత్యములు రాలఁజొచ్చెను.

'ఈ రిత్తకోరిక వెల్వరింపఁ దగినదికాదు. అయినను నీతోడ నెన్నియోసార్లు చెప్పవలెనని తలఁచియు మరల నిష్ప్రయోజనమని భావించి యూరకుంటిని. ఇపుడు నీవంటి చెలికత్తె యడుగఁగా దాఁచుటతగదు. నాఁడు మనమిరువురము గోల్కొండలో సరోవర స్నానముచేసి బహిస్సౌధోపరిభాగమునుండి యిటునటు తిరుగుచుంటిమి. జ్ఞప్తియున్నదా ?'

'ఆ ! ఉన్నది. లేకేమి ? నాఁడు తోఁడి యాడువారితోఁ జక్కఁగా నాడితిమి'

'అవును చెలీ ! ఆనాఁటి సాయంకాలము-'ఊరకుండెను.

'ఏమి జరిగినది ?'

'ఒక యుత్తమాశ్వమునెక్కి సర్వసౌందర్య మూర్తి యగు నొక రాజపుత్రుఁడా మార్గమున రాలేదా?'

'నాకా విషయమేమో అంతగా జ్ఞప్తిలో లేదు'

'జ్ఞప్తిలేకేమి! నీ విట్లనలేదా? 'ఆహా! చెలీ! చూచితివా యీ దివ్యసుందర విగ్రహమును? ఎంత మనోహరముగా నున్నది! కాని యది నిష్ప్రయోజనము సుమీ! అతఁడు హిందువుఁడై నాఁడు. తురుష్క యౌవనుఁడైన నెంత బాగుండును!'

'ఆఁ! స్మృతికివచ్చినది'

ఇరువురును గొంచెము సేపూరకుండిరి.

'అతనియందు నీ మనము లగ్నమైనదా యేమి?'

అవునని తలయూచెను.

'చెలీ! ఈ కోరిక నీకెట్లు లభ్యమౌను? అతఁడురాజకుమారుఁడుగదా? వారు తురుష్కులను ద్వేషింతురు. అతఁడు నీయందు నీవలెనే అనురక్తుఁ డయినంగదా నీకోర్కె సిద్ధించుట? సహజతురుష్కద్వేషియగు రాజపుత్రుఁడెట్లు నీయందు మక్కువ వహింపఁగలఁడు?'

'అది నేగ్రహించితిని. అతఁడు నాయందుఁ బ్రేమ వహింపకపోలేదు.'

'చెలీ! అయినను ఇది యెట్లు సిద్ధించును? మీరు మతాంతరులుగదా?'

'మతాంతరులైననేమి? మన తురుష్కులు కొందఱు రాజపుత్రాంగనలం బెండ్లియాడుటలేదా? నిన్ననేకదా అక్బరు రాజపుత్రస్త్రీని బెండ్లియాడినది? మనతురుష్క సేనాధిపతి పుత్రిక యొకతె రాజపుత్రుం బెండ్లియాడలేదా? మతము నకు కొద్దివారైననేమి! గొప్పవారైననేమి?'

'మీతండ్రిగారి కిది సమ్మతముకావలదా? నిన్ను మీ తండ్రిగారు సేనాధిపతియగు మీర్జకుం బెండ్లిచేయ నిశ్చయించు చున్నారు.'

'త్రికరణశుద్ధిగా నేనతనిని వలచితిని. మఱియొకని నెట్లు పెండ్లియాడుదును? స్త్రీలు మనోవాక్కాయ కర్మల నొకనినే వరింపవలయునని మనశాస్త్రములు చెప్పుటలేదా? మనసా నమ్మినవారిని విడిచి వేఱొకనిం జేపట్టుట యుత్తమ సాధ్వీ లక్షణమగునా?'

'స్త్రీలు స్వతంత్రురాండ్రుకారు. నీతండ్రియిష్టముకాని యొకని వరించుటకును, ఇంకొకని వరియింపకుండుటకును నీ యిష్టమేమున్నది? నీతండ్రి మీర్జకుం బెండ్లిచేయఁబూనియుం డఁగా ఆయన నాపూన్కినుండియెట్లుమరల్చి నీమనోరథమును సంపూర్తి చేసికొనఁగల్గుదువు?'

'నాకట్టిసంబంధము వలదని నానిశ్చితాభిప్రాయమును జనకునకు నివేదింతునా?'

'నీవు నివేదింతువే యనుకొమ్ము. అతఁడు దానికెన్నఁటికి నంగీకరింపఁడు. అప్పుడు నీవేమి చేయఁగలవు? ఇట్టియనర్హాభిప్రాయముంబూనినందుచే నీకుఁగల్గు లాభము సున్న. అది యెప్పటికిని నెరవేరదు. పైన జననీజనకులకుంగష్టము సంభవించును సుమీ!'

'ఎన్ని కష్టములు వచ్చినను నానిశ్చితాభిప్రాయమునునేను వదలఁజాలను. ప్రాణయులున్న నేనామహామహుని కరముంబట్టి సర్వసౌఖ్యముల నందఁగల్గుదును. లేనినాఁడుతృణమువలె నెంచి ప్రాణమును విసర్జింపనెంచితిని. అంతేకాని తదర్పితమగు నీతనువును నన్యుఁడెవఁడును తాఁకఁజాలఁడుసుమీ!'

ఆపెపొడవగు నల్లనికన్నులనుండి బాష్పములు స్రవింపఁ దొడంగెను. స్వరముమారెను. ఆమె మరల గద్గతికతో మెల్లఁగా నిట్లనెను.

'అయినను, నాజన్మ మధ్యమున తదీయసుకుమార కరస్పర్శభాగ్యముచేకూరదు. విచారనిలయమై, నిరంతరప్రస్రవద్బాష్పసమేత నేత్రయుగ్మమై నా యీజన్మమిట్లు కృశింపవలసినదే సుమీ!'

చెలికత్తెయు నామాట లాలకించెను. ఒడలు పులకించెను. ఆమెకును గనులనుండి వర్షధార లుపక్రమించెను. కాని యామె వానిని నివారించెను.

'పోనిమ్మా. నీతండ్రి యంగీకరించినను, అతఁడు సుఖ లభించుననియు నీయం దతనికట్టి విశ్వాసముండుననియు మన ము విశ్వసించుటకుందగిన దృఢప్రమాణమేమి కలదు?'

'కలదు. అతఁడు నన్ను విశ్వసించును' అని తనవ్రేలి యుంగరముం జూపెను.

ఆమెతనువు పులకించెను. కను లానందద్యోతకార్థ నిమీలనముల నొనర్చుచుండెను. విలాసినీ విలాసవంతులకుఁ బరస్పర ప్రణయ యుక్తమైన ప్రథమ సమావేశముకంటె మఱి సంతోషములేదు. అది లజ్జాసమేతము. పరస్పర శరీరకంప సుకు మారము. మనోహరము! అత్యంత సుఖప్రదము. అది యా కోమలాంగుల కెన్నఁటికిని మఱపురాదు. చెలికత్తె చిఱు నగవు నవ్వెను.

చెలికత్తె నూర్జహాను భావముం జక్కఁగా గ్రహించెను. ఆమె తనహస్తాంతర్థానమునుండి యొక చిత్రఫలకమును దీసి నూర్జహాను కరకమలమునం దుంచెను. ఆమెకట్లు చేయునప్పుడు చిఱునగవు దుర్నివార్యమై మొగమునఁ దోఁచుచుండెను. ఆమె గ్రహించెను. ప్రభాకరదర్శనమునఁ గమల ముకుళమువోలె నామె ముఖము ప్రఫుల్ల భావమును వహించెను. ఆమె మనో హరుని రూప మందుఁ జెక్కఁబడియుండెను.

కవులును చిత్రకారులును సమవ్యాపారముకలవారు. ఇరువురును మనోహర వస్తుసంచయములంజూచి లోకరంజ

నార్థము చక్కఁగాఁ జిత్రింతురు. కవులవలెనే చిత్రకారులును జిత్రించునప్పుడు స్వభావాతిశయోక్త్యలంకారముల సాయము వహింతురు. కాని యీచిత్తరువు నందతని దివ్యమూర్తి సంపూర్ణ సౌభాగ్యము అతిశయోక్తింజెందక యున్నను కొఱఁత నొందియుండలేదు.

'అతఁడిపుడు విజయనగరసైన్యములలోఁ గృష్ణకావల ప్రక్కనుండును. పోయి తీసికొనివచ్చెదను. అందుకేమి చేయు మందువు?'

'అబ్బా! నాకిపు డేమియుఁ దోఁచుటలేదు. మనస్సెంతయు నలసియున్నది. ఇపుడు నేనేమియుఁ జేయఁజాలను.'

ముప్పదిమూఁడవ ప్రకరణము

మార్జ

సంధి నడచుచుండెను. ఇరుపక్షములవారును గృష్ణకు రెండు ప్రక్కలనుండిరి. యుద్ధచిహ్నములేవియుఁ గన్పట్టుట లేదు. అందఱును సంధియగునని తలఁచుచుండిరి. తురకలు మాత్రము హిందువులవలె ప్రమత్తులై యుండలేదు. ఎప్పుడు వచ్చి శత్రువులు మీఁదఁబడుదురోయని సిద్ధముగానుండిరి. హిందువులు సంధియగును గదాయని చూచుచుండిరి.

నాఁటిరాత్రి రామరాజాదులు యోజించినట్లు మఱు నాఁడు మహాసభ కావింపఁబడెను. సామ్రాజ్యమునందుఁ బ్ర సిద్ధింగాంచిన యెల్లవారును విచ్చేసిరి. నాఁటిరాత్రి వారు తల పోసిన మూఁడు షరతులను నేకగ్రీవముగాఁ బ్రజలు, రాజులు, మంత్రులు, యోధులు, అందఱు నొప్పుకొనిరి. అందుచే నవా బుల కిట్లు వర్తమానమంపిరి.

"మీరుకోరిన షరతులలో నీమార్పులంగీకరింప వల యును. లేనియెడల మాకంగీకారముకాదు.

(i) యుద్ధపుఖర్చులు మీరు మూఁడుకోట్ల నిత్తు మన్నారు. అది చాలదు. అయిదుకోట్లుగా దానిని మార్పవల

యును. మాకు రమారమి యిప్పటికిఁ బదికోట్లయినది. అయి నను సంధియం దుభయపక్షముల సేమమును యోజించుట రాజధర్మము గావున నట్లుచేసితిమి.

(ii) మీరిచ్చెదమన్న దుర్గములును, దేశమును, ఇది వఱకు మా స్వాధీనములోనున్నవే కావున భూమిని హెచ్చింప వలయును. గోవా, తలికోట, బీజపూరు, కోవిలకొండ రాజు కొండ లుత్తరపు సరిహద్దుగాఁగల్గి పడమటిసముద్రము పడ మటియెల్లగాను, గోదావరి తూర్పుటెల్లగాను గలప్రదేశము నంతయు మాకు నీయవలయును.

(iii) పైమార్పులు రెండునుగాక యొక క్రొత్తషరతును మేము కోరుచున్నాము. మీలో గోల్కొండ నవాబు కుమార్తె నూర్జహానును మాప్రతాపసింగునకిచ్చి పెంచేయ వలయును. తక్కినదెల్ల మాకంగీకారమే."

ఇందులకుం బ్రత్యుత్తరమిచ్చుటకు మూఁడుదినములు వ్యవధినొసంగిరి. ఎట్లయినను రామరాజు పక్షమును సంధి నెపమున మోసగింపనెంచిన నవాబులు పై రెండు మార్పులకు నంగీకరించిరి. కాని మూఁడవ షరతునకు వారి కింకను కర్త వ్యము స్ఫురింపలేదు. ఆ యొక్క షరతువలన వారు తలంచిన దెల్ల వ్యర్థమగునట్లు కనంబడుచుండెను. ఆషరతున కంగీకరింప కున్నయెడల యుద్ధముసిద్ధము. ఇది వారుచేయఁదలఁచుకొన్న మోసమునకు విఘాతముఁజేయును. కేవలమీస్థితిలో హిందు

వులు పొరఁబడరని వారెఱుంగుదురు. రెండుదినములు గడచె
ను. మూఁడవదినము సాయంతన మాయెను. గోల్కొండ
నవాబున కేమియుం దోఁచలేదు. తదితర తురుష్క ప్రభువుల
చిత్తము లెట్లున్నను గోల్కొండ నవాబు చిత్తము నూర్జహా
నును ప్రతాపసింగునకు నీయ నంగీకరింపలేదు. వారయినను
ఇట్లుచేయుట యుక్తమని పైకిఁజెప్పలేదు. మఱుచటిదినము
గోల్కొండనవాబు తన హృదయమును వ్యక్తముచేయక
తప్పదు. ఎల్లని యితర నవాబులు సంధికి రాయబారమును
నడుపుటే యుక్తమని తలంచుచుండిరి. అతనికిని లోన నట్లే
యుండెను. అందుచేతనే అతని మనస్సేమిచేయుటకును దెగ
కుండెను.

అతఁడొంటరిగాఁ గూర్చుండి యుండెను. అతఁడే
మేమో యోజించుకొనుచుండెను. చీకటిపడెను. అచ్చటఁగాని
యాప్రాంతమునంగాని యెవరునులేదు. అతనికిపుడు నూర్జ
హాను ప్రతాపసింగుని ప్రేమించి కృషించుచున్న వార్తకూడఁ
దెలిసెను. అతఁడిట్లు యోచింపసాగెను.

'ఈసందిగ్ధసమయము దుర్భరముగానున్నది. ప్రతాప
సింగుత్తమవంశీకుఁడు, సుందరుఁడు. అదియునుంగాక కుమారిత
నూర్జహా నతనియందు బద్ధానురాగయైయున్నది. సమయ
మో సంకటమయమై విషమముగానున్నది. అతనికి నూర్జ
హానునిచ్చి పెండ్లిచేయనా? చేసిన నేమితప్పిదము? తప్పులేని

కార్యము నాచరించుటకేల జంకవలయును? నేఁడు తురుష్కయువతులు హిందువులను, హిందూయువతులు తురుష్కులను బెండ్లియాడుచుండుటలేదా? ఛీ! అదియుక్తముకాదు. హిందువులు కాఫరులు. మతాంతరులై విగ్రహారాధనతత్పరులగు పాపులతో సంబంధబాంధవ్యములు చేయనగునా? అయినచో నీవిదివఱకేల పెక్కండ్రు హిందూయువతులతో విహరించితివి? ఇపుడు జగన్మోహినికై ప్రాణములనుగూడ విడువనేల సంసిద్ధమగుచుంటివి? కాదుకాదు. అదివేఱు. దైవసాక్షిగా ధర్మపత్నిగా నొకరితెను వరించుటయందును, వివాహమాడక యువపత్నులనుగాఁ జేసికొనుటయందును భేదము చాల కలదు. అయినను ఆ విషయ మట్లుండనిమ్ము.

నేటితో వ్యవధిమూఁడుదినములు కైపోయినవి. రేపు యుద్ధము ప్రారంభముగా నున్నది. ఇదివఱకు విజయనగరము వారితో నెన్నియుద్ధములు చేసినను, ఒక్కదానియందుఁగూడ మాకు విజయము లభించినదికాదు. ఒక్కహిందువునకు నల్గురైదుగురు తురుష్కులున్నను గెలువలేకపోయితిమి. అట్టిచో నిప్పుడు మాసైన్యము రామరాజుసైన్యమునకు రెట్టింపు మాత్రమేకలదు. ఇఁక మాకు విజయసిద్ధి యెట్లుచేకూరునో తెలియకున్నది. పాపము! నవాబులెల్లరు నన్నును, ఆదిల్షాహాను నమ్మి యుద్ధభూమికి వచ్చినారు. మాపక్షమే యోడినచో వారికంతములకు నమ్మించి యురిపోసినట్లుండును. అంతేకాదు, మాకు

రాజ్యములు దక్కవు. అన్నియును ఆంధ్రులపాలు కావలసి వచ్చును. ఈయొక్క కారణముచే నిన్ని పాట్లు సంభవింప నున్నవి. కర్తవ్యమేమియుఁ దోఁపకున్నది. ఏమిచేయుదును.?

నావలన నిందలకిన్నిపాట్లుగల్గుటయేగాక తురుష్క ప్రపంచములో నాకుంగల్గు నిందలు చెప్పశక్యముగాదు. పెక్కు వత్సరములనుండి సిరముగానున్న మహమ్మదీయ రాష్ట్రము లను నాల్గింటినొక్కసారిగా నాచేతితో నాశముచేయనా? చేసి నచో నల్గురు తురకలున్నచోటఁ దలయెత్తుటకు నాకు వీల గునా? ఎత్తఁగల్గుదునా?'

అంతలో నతనిమంత్రి యచటికివచ్చెను. నవా బతనిం జూచి 'కూర్చుండుఁడు' అనెను.

'కూర్చుండెదను కాని తమరేదో యోజించుచున్న ట్లున్నారు? ఏమది? మీముఖ మంత విచారవంతమయి యున్న దేమి?'

'లేదు. నేను సంధివిషయమునే విచారించుచున్నాను. ఇప్పటివఱకు నాకేమియుందోఁచినదికాదు. అంతకంటె మతే మియులేదు. మీరేమి ఆలోచించినారు?'

'దీని కింతగా విచారింపవలయునా? నేనొక క్రొత్త పద్ధతింద్రొక్కందలఁచితిని. రండు, మీకంతయు నివేదించెను.'

మంత్రి శిబిర మచ్చటికిం గొంచెము దూరమునగలదు. ఆ ప్రదేశమెల్ల నిశ్శబ్దముగా నుండును. వారా శిబిరములనుండి

బయలు దేఱి కొంతదూరము పోవునప్పటికి నిర్జనమైన బయ లొకటి తగిలెను. వారు నల్దిక్కులకును దృష్టిని సారించి పరీక్షించిచూచిరి. ఎవరును గన్పడలేదు. ఆ బయలులో స్వారి చేయుచు మెల్లగా నిట్లు భాషించిరి.

'మీరాలోచించిన తంత్రమేది?'

'ఏమియును లేదు. మీ కుమార్తె నూర్జహానువంటి బాలికయొక్కర్తు (విజాపూరులో నవాబు) సేవయందున్నది. ఆమెను పూర్వము నే నొకసారి చూచియుంటిని. ఆమెను జూచిన మన నూర్జహానునుజూడ నక్కఱ లేదు. ఇరువురును, ఒక్కతీరుగనే యుందురు. చిరపరిచయము గలవారు తప్ప నెవ రును వీరిరువురకు భేదమును గన్గొనం జాలరు.'

'అట్లయినచో నాపె మనకుఁ జాలనుపకృతి చేయఁ గలదు. ఎంత ధనమును ఖర్చుచేసినను ఆపె లభించినంజాలును'

'మొన్న నే ఆపెకొఱకును ఆపెతల్లికొఱకును గొందఱ సేవకుల నంపితిని. వారు పోయి యామెను దీసికొనివచ్చినారు. ఆమె యిప్పుడు నాశిబిరమున నున్నది. సరిగా మన నూర్జహాను వలెనే యుండును. ఆమెనే నూర్జహానని ప్రతాపసింగునకుం బంపుదము. తరువాతఁ గాఁగలకార్యమునువిచారింపవచ్చును.'

'ఆమె యిందు కొడంబడునా?'

'ఆమె సద్గుణవతి. స్వదేశాభిమానురాలు. ఈ కా ర్యము నత్యంత భక్తితోఁ జేసెదననియున్నది.'

'అయినచో మన కార్యము సిద్ధింప వచ్చును'

వా రిరువురు శిబిరమును సమీపించిరి. అందు ప్రవేశించునప్పటికి ఆ సుందరి కూర్చుండియుండెను. ఆమె నిలువఁబడెను. ఆ ముగ్వురు నుచితాసనములపైనం గూర్చుండిరి. రాజామెతోఁ నేమో సంభాషించెను.

ముప్పదినాల్గవ ప్రకరణము

వివాహము

మార్జను గోల్కొండ నవాబుకూతురని మోసముచేసి మఱునాఁ డంపుటకు నిశ్చయింపఁ బడెను. ఆ కుట్ర యెవరికిని దెలియదు. నూర్జహాను మాత్రము దాసిం దెలిసికొనెను. మార్జతల్లియు, మార్జయు, ఆదిల్షాహాయు నందులకంగీకరించిరి.

సంధి నుభయపక్షములవారు నంగీకరించిరి. యుదములు మానివేసి ఇరుపక్షములవారును శాంతితోను, స్నేహముతోను, ఉందురని యెల్లరును నమ్మిరి. నేఁడు నూర్జహానును దమ సైన్యాధిపతియగు ప్రతాపసింగున కిచ్చి పెండ్లిచేయుదురని హిందూభటులెల్లరు నానందమున మునిగియుండిరి. రాజులు, సేనాధిపతులు, యోధులు, భటులు, అందఱును సాయంత్రమా పెండిలిం జూడ సిద్ధపడుచుండిరి. గోల్కొండ నవాబుయును మార్జనంపుట కామెను సర్వాలంకారభూషితురాలిం జేయించెను. సంధిపత్రములపైన నవాబులెల్లరును దస్కతులు చేసిరి. మనుష్యులు నీతికి ధర్మమునకును లోఁబడవలయును. కాని కాగితము లేమిచేయఁగలవు? ఇష్టములేని షరతులనెన్నియేని వ్రాసి యొడంబడికలు పెక్కులు సృష్టింప వచ్చును.

అవి యన్నియుఁ జెల్లించుట కిష్టపడనివారిం బైఁబడికొట్టునా యేమి?

ఇరుపక్షములవారును గోల్కొండ నవాబు నిజముగాఁ గూతును బ్రతాపసింగునకిచ్చి పెండ్లి చేయుననని నమ్మిరి. ఇంతలో నూర్జహా నొకతంత్రముఁబన్నెను. ఆమె తనసేవకురాలిని వెంటఁ బెట్టుకొని యితరు లెఱుఁగకుండ మార్జయు నామె తల్లియు నున్న శిబిరమునకరిగి వారికిం దనయుద్దేశమును వెల్లడించెను. మఱియుం బెక్కువేలుచేయు నాభరణంబుల నొసంగెను. ప్రతాపసింగునకుఁ దమతంత్రము తెలిసిన యెడల తమ్మేమి చేయునోయని వా రిరువురు భయపడుచుండిరి.

ఆ యాభరణములంజూచి సంతసించిరి. అంతకంటెఁ దమ విముక్తికి మఱి హెచ్చుగా సంతసించిరి. మార్జ వేష మును రాజసుత యలంకరించెను. రాజసుతవేషమును మార్జ యలంకరించుకొనెను. నిజముగా నా యిరువుర మొగముల లోను, దేహములలోను, తీరులలోను, భేదము లేశమునులేదు. ఉన్నను నిత్యపరిచయము గలవారుకూడఁ గనిపెట్టఁజాలరు. అచ్చటినుండి మార్జ నవాబుకూతురు వేషముతో నామందిర మును జొచ్చెను. నూర్జహాను మార్జవేషముతో నచ్చటనే యుండెను. నూర్జహాను ప్రతాపసింగుకడకుం బోయిన వెనుక మార్జయు నామె తల్లియు నడిరాత్రివేళ పారిపోవు నేర్పాటులు చేసికొనిరి.

సాయంత్రమాయెను. మార్జను నూర్జహానుగా నెల్లరును భావించిరి. ఏనుగులతో గుఱ్ఱములతోను, తగిన భూషణములతోను వైభవముగాను, ఆడంబరముగాను గోల్కొండ నవాబు కృష్ణా తీరముననున్న యా రామరాజు యుద్ధశిబిరములలోఁ బ్రవేశించెను. అతనికిం దగిన గౌరవము లెల్ల జఱుపఁబడెను. రామరాజు, మంత్రులు, సేనాపతులు, ఇతరులు, అతనిం దగినవిధాన గౌరవించిరి. మహావైభవముతో నా రాత్రి యాపెండ్లి కావింపఁబడెను. కాని యా జఱుగుచున్న పెండ్లి తన కుమార్తెదేయని నవాబు లేశమేని యెఱుఁగడు. తన మోసము ఫలించినదని యతఁడు సంతసించుచుండెను.

హిందువులు తురుష్కనాథుని సుతను ప్రతాపసింగు పెండ్లాడం గల్గినందులకు సంతోషించుచుండిరి. ఆ యిరువురును స్ఫురద్రూపముకలవారు. లోకములోఁ జాలమంది యా సంబంధము తగినదేయని మెచ్చిరి.

నూర్జహాను తన కోరిక యీడేరినందుల కపరిమితానంద భరితురాలాయెను. ప్రతాపసింగు హృదయము కూడఁ బరిపూర్ణానంద సముద్రమునం దేలి యాడుచుండెను.

మోహామునకును ప్రేమకును భేదము చాలఁగలదు. మోహాము వేఱు. ప్రేమ వేఱు. అది యిదికాదు. ఇది అదికాదు.

ముప్పదియైదవ ప్రకరణము

నిద్ర

మరునాఁడుదయమున గోల్కొండ నవాబు పోవు నపుడు తాను వెళ్ళి యితర నవాబులనంపి వైచి దిరిగి విజయ నగరమునకు వచ్చెదనని చెప్పిపోయెను. రామరాజ వేంకటాద్రి తిరుమలరాయలును చక్రధరుఁడును వల్లెయని యతని నట్లు చేయుటకుఁ బురికొల్పుచుఁ దమ యానందముం దెలిపిరి.

కుతుబ్ శాహా యట్లు తన యుద్ధశిబిరములకుంబోయి కడమ బీజపూరు, బేదరు, అహమ్మద్‌నగరు నవాబులంబిల్పించి కర్తవ్య మాలోచింపఁదొడంగెను. గోల్కొండ వారి సేనలు కొన్నిదక్కఁదక్కినవన్నియు నారాత్రి యచ్చటినుండి పోవుట కేర్పాటు చేయంబడియెను. యుద్ధమును మాని నవాబుల సైన్యములన్నియు స్వదేశమునకుం బోవుచున్నట్లు వార్తలను వ్యాపింపఁజేసిరి. నాఁడుదయము మధ్యాహ్నము కొన్ని శిబిరములను పెఱికివేసిరి. భటులందఱు సాయంత్రమువఱకు సన్నాహములను జేయుచుండిరి.

రామరాజు పక్షము వారు నాఁడు గాక మఱునాఁడు సాయంత్రము తిరిగి విజయనగరమునకుంబోవ నిశ్చయించు

కొనిరి. అందుచే నిశ్చింతగా నా రాత్రియెల్ల నచ్చటంగడపి మఱునాఁడు ప్రయాణసన్నాహములు చేయవచ్చునని యూహించుకొని యూరకుండిరి.

సాయంకాలము కావచ్చుచుండెను. నవాబుల సైన్యములలో నాల్గింట మూఁడువంతులు బయలుదేఱి యుత్తరముగా గొందఱును, వాయువ్యపుమూలగాఁ గొందఱును, ఈశాన్యపుమూలగాఁగొందఱును వెడలిరి. వా రప్పుడుమాత్ర మేయాయుధములను గొనిపోవుచుండలేదు. కాని వలయునాయుధము లెప్పుడు కావలసిన నప్పుడు దొరకుటకు వీలుచేయఁబడెను. వారు పోవునప్పుడు సర్వజనులును తమస్థానములం దప్పక యుద్ధమం దేయేభాగముల నెవరెవరి యాధిపత్యములలో మెలఁగుదురో అట్లే పోవుచుండిరి. అందుచే నాసైన్యములలో నెవరున్నది యెవరు లేనిది యెవరేని క్రొత్తవారు మోసము చేయుటకు వచ్చినది సులువుగా నెఱుఁగనచ్చును. ప్రొద్దు గ్రుంకఁగనే దీపములు వెల్గించి కొందఱు హస్తములలో ధరించి యితరులకు మార్గములఁ జూపించుచుండిరి. వారి ననుసరించి సర్వసైన్యములును నడచుచుండెను. ఆసైన్యసముద్రముల ప్రయాణభేరులును కలకలములును బ్రపంచమెల్ల నిండిపోయెను. క్రమక్రమముగాఁ బ్రొద్దుగ్రుంకినకొలఁది వారి చప్పుడులును తగ్గుచుండెను. ఎన్మిది తొమ్మిది గంటలగు సరికి వారిఁకఁ జప్పుడు చేయుటను మానిరి. నిశ్శబ్దముంగా నొకరితో నొకరు మాట్లాడకుండఁ

బోవుచుండిరి. అధికార్లు తమతమ పనులను జాగ్రత్తతో నిర్వర్తించుచుఁ దమ యధికారములలో నున్నవారిని వారి స్థానములం దప్పి పోకుండఁ జేయుచుండిరి. భటులెల్లరు జాగరూకులై ప్రమత్తత నందక తమతమ మార్గములలో మెల్లఁగా నడచుచుండిరి.

అర్థరాత్రమాయెను. ప్రపంచమెల్ల నంధకారబంధురమై యుండెను. కాఱుచీకట్లు సర్వత్ర వ్యాపించి దృష్టిని చొరనీయకుండెను. నాల్గుదిక్కులయందు నెచ్చటను మానవ సంచారము కానవచ్చుటలేదు. సమీపస్థకృష్ణాతరంగిణీమధ్యస్థతములై మండూకతండంబులు బెక బెక మని యత్యంత కఠోరములగు దీర్ఘధ్వనుల నాచరించుచుండెను. ఆధ్వనులు మాత్రము దిగంతములయందుఁ బ్రతిధ్వనించుచుండెను. ఆస్రవంతికిం బ్రాంతము లందున్న పచ్చిక బయళ్ళలోఁ జిన్న చిన్న కీటకములు కీచుకీచుమని ధ్వనించుచుండెను. ఆరాత్రి భయంకరమైయుండెను. అచ్చటచ్చట నాతరంగిణికి సమీపములందున్నయడవులలోఁ గ్రూరమృగములు తమకు యుక్తములైన తెఱంగుల నినాదములు సల్పుచుండెను.

శత్రుపక్షము వారు బయలుదేఱి పోవుదురను వార్త రామరాజునకును దత్సర్వసైనికులకును, ఇతరులకును దెలిసెను. వారు బయలుదేఱి పోవుటను లెస్సగాఁ బ్రయత్నించి చూచిరి. తమకు విశ్రాంతికలుగునని తలంచిరి. చాలకాల

మునుండి వారికి పాపము రాత్రులయందు నిద్దురలేదు ! నేఁడు కుంభకర్ణులవలెఁ బ్రపంచమెఱుఁగక హాయిగా నిద్రింపవచ్చు నని సంతసించిరి. అర్థరాత్రము సమీపించెను. రామరాజు సైనికులెల్లరు హాయిగా నిద్రించిరి. యోధులు నిద్రించిరి. సేనాధిపతులు నిద్రించిరి. వేంకటాద్రి తిరుమలరాయాదులు నిద్రించిరి. ఆ నిద్ర వట్టినిద్రకాదు. గాఢనిద్ర. గుండియల పైనం జేతులనుంచుకొని మైమఱచి నిద్రించు నమూల్యమైన నిద్ర.

విజయనగరసామ్రాజ్య సైన్యశిబిరములలోపలను వెలుపలను, ముందు బజారులందును, ఆవశ్యకములైన సర్వస్థలంబు లందును దీపములు వెలుంగుచుండెను. ఆ సర్వ సైన్యముల చుట్టును, మధ్యను పెక్కువందలమంది రక్షకభటులు మాత్రము నిద్రింపక కావలికాయుచుండిరి. కొందఱు రక్షకభటులు శిబిర శ్రేణులమధ్యమున నున్న వీధులవెంట నిశ్శబ్దముగా సంచరించుచు నెచ్చట నేమి జఱుగుచున్నదియుఁ జూచుచుండిరి.

అట్టి భయంకరమగు నిశాసమయమున నిరువురు మానవులు విజయనగర సైన్య శిబిరముల కభిముఖులై నవాబుల సైన్యముల వైపునుండి యత్యంత వేగముతో గుఱ్ఱములను బరుగెత్తించుచు వచ్చుచుండిరి.

వారి గుండెలు దడదడఁ గొట్టుకొనుచుండెను. ఆదడ దడను వీక్షించితిమేని వారిగుండెలు నిజముగాఁ బగులునని

మైన మనుకొందుము. వారి యాతురత వర్ణనాతీతము. వారు గుఱ్ఱములం బరువెత్తించుచు విజయనగర సైన్య శిబిరములకు మిక్కిలి సమీపమునకు వచ్చిరి. వారి కప్పుడు దీపములకాంతి కనంబడుచుండెను.

వా రా దీపముల వెలుతురున నటునిటుంబరికించిరి. సమీపములో మానవు లెవ్వరును వారికిం గానరాలేదు. వారు స్వారి మానలేదు. వారి యాతురత అంతకంత కతిశయించు చుండెను. వారిట్లు భాషింపఁదొడంగిరి.

'శ్రీధరా! చూచితివా విజయగనర సామ్రాజ్యమునకెంతలో నెంతటి విపత్తులు వచ్చుచున్నవో? ఆహా! దైవమా! నీచేతలు విచిత్రములు. రాజ్యముల నిముసములోఁ గూలం ద్రోతువు'

'అవును. సజ్జనులయిన వారి మంత్రముంగొనక దుర్జనులయు ద్రోహులయు, పాపులయు, తంత్రములంగొని రాజ్యమేలు వారి కాపదలు రాకయుండునా?'

'అయినను, అందులకు వారిం దూషించి ప్రయోజనము లేదు. తమనోటతాము మన్నుం గొట్టుకొనవలయునని యెవరు నెన్నఁడును దలంపరుకాని వినాశకాలము సంప్రాప్తమగు నప్పటి కిట్టి బుద్ధిని దైవము కల్గించును'

'చూచితివా చక్రధరుఁడు నేఁడేమి చేసినాడో? శత్రురాజుల పోకను రామరాజెఱింగియు, ఏకాలమున నేమివచ్చు

నోయని కొంతమంది వేగుల వారిని కృష్ణాతీరమునకుఁ బోయి రాత్రి తెల్లవారు వఱకు నేమేని యాపదలు సంభవింప నున్నచో మాకెఱిఁగింపుడని చెప్పి పంపఁగా వారికి జక్రధరుఁడు మఱియొకపనిని గల్పించి వారి నాపనినుండి తప్పించి నాఁడు.'


'అవును. స్వతంత్రముకలదు. స్వకార్యము నెట్లేని నెగ్గించు కొనవలయును. ఇఁక నే పనిచేయకుండును? కాని తుదకితని నాదిల్ శాహా నాశనముచేయునని మాత్రమెఱుం గఁడు. పాపము! వృథాగా సామ్రాజ్యనాశమును తన నాశ మునుకూడ చేయ సాహసించినాఁడు. ఏమికానున్నదో! ఇం తకు దైవవిధి కాక మానదు'

'ఇంతలోవారు కృష్ణదాటుదురు. నే నటుపోయి ముందు తిరుమలరాయల సైన్యమును మేల్కొల్పెదను'

'అవును. నీవు రాధాకుమార ప్రముఖనిఖిల యోధ వర సైన్యాధిపతి వర్గములను మేల్కొలిపి యిటు వేంకటాద్రి సైన్యములలోనికి రమ్ము. నేను రామరాజు సైన్యములం బ్రవే శించి విజయసింహాదులను మేల్కొల్పెదను. తరువాత వేంక టాద్రి సైన్యములలోనికివచ్చి నిన్నుం గలిసికొని కర్తవ్యాం శముం జెప్పెదను. ఇప్పుడు వ్యవధిలేదు. రక్షక భటులను సేవకులను సేవకు రాండ్రను దాసీలను గన్పడ్డవారినెల్ల సైన్య ముయొక్క నాల్గు మూలలకుంబంపి వారినెల్లరును మేల్కొను

నట్లు చేయుము. నేను యుద్ధభేరీలను వాయించునట్లు చేసెదను. త్వరపడుము! త్వరపడుము!!'

'అట్లే' అని యాతఁడు గుఱ్ఱమును ఆవలివైపునకుం దోలెను. ఇరువురు నాయుద్ధశిబిరమున ప్రవేశమునకుందగిన సాధనంబులను రక్షక భటులకుఁజూపి లోపలఁ బ్రవేశించిరి.


తాళికోట
యుద్ధము.
క్రీ.శ. 1565.
బిజాపురము.
గోల్కొండ
బీదరు
అహమ్మదనగర్
తాళికోట
కృష్ణానది.
తిరుమలరాయలు
వేంకటాద్రి
రామరాజు.

ముప్పదియాఱవ ప్రకరణము

యుద్ధము

ఒక డట్లు రామరాజు క్రిందనున్న సైన్యములలోఁ బ్రవేశించి యెల్లరను మేల్కొలుపుచుండెను. 'శత్రువులువచ్చుచున్నా'రను కేకలు నల్దిక్కులయందును బ్రతిధ్వనించుచుండెను. రక్షక భటవర్గములు నాల్గుమూలలకును పరువులెత్తి తమకుఁదోఁచిన చందాసం గేకలు వైచుచు నెల్లసైనికులను యుద్ధమునకుం బురికొల్పుచుండిరి.

కొందఱు కండ్లు నులుముకొనుచు లేచుచుండిరి. మఱి కొంద ఱుల్కిపడుచుంరి. కొందఱు నిద్రనుండి లేవలేక లేప వచ్చిన వారిం దిట్టుచుండిరి. 'తురుష్కులువచ్చుచున్నా'రన్న మాటలు చెవింబడఁగనే పండ్లు పటపటమని పించుచు కొందఱు ఖడ్గముల కేగుచుండిరి. 'ఏరిరా? తురుష్కులెక్కడ?' అని కొందఱు కేకలువైచుచు బరువెత్తుచుండిరి. కొందఱు లేచి తమయస్త్రములను సిద్ధముచేసికొనుచుండిరి.

రణదుందుభులు భూమ్యాకాశమధ్య ప్రదేశమునంతను వ్యాపించుచుండెను. కొంద ఱొండొరులం బ్రోత్సహించుకొనుచు యుద్ధసన్నద్ధులగుచుండిరి.

శ్రీధరుఁడు తిరుమలరాయల సైన్యములను మేల్కొలుపుచుండెను. రాధాకుమార విజయసింహప్రముఖ మహాయోధులు మేల్కాంచిరి.

ఆయుధాగారములం దెరచిరి. సేవకులు వేలకొలఁది పోయి యే యే శిబిరములలో నే యే భటుల కే యే యాయుధములు కావలయునో తెలిసికొని వారికవియెల్లం దెచ్చియిచ్చుచుండిరి. ఎవరికిఁదోచిన చందాన వారు పాటుపడుచుండిరి. యోగియు శ్రీధరుఁడును ప్రవేశించి యింకను గడియకాలేదు. అప్పుడే తురుష్కులు రామరాజు సైన్యమును సమీపించిరి.

వారి సైన్యములలో దీపముల నన్నిఁటిని ఆర్పివేసిరి. అందుచే వారు దృష్టికిం గోచరించుటలేదు. కాని పుడమియీనినట్లు లక్షలకొలంది భటులు ఏన్గులు గుఱ్ఱములు వచ్చిపడుచుండెను.

ముందు వచ్చి యెంత మేల్కొలిపినను విశేషకాలము వ్యవధి లేనందున సర్వసైన్యములును మేలుకొనుటకు వీలుగలుగలేదు. నిద్రావస్థలో నున్న కొండఱను దురుష్కులు శిబిరములలోఁ బ్రవేశించి నఱకుచుండిరి.

రామరాజు, వేంకటాద్రి తిరుమలరాయలు, విజయసింహుఁడు, రాధా కుమారుఁడు మొదలగు వారెల్ల సైన్యములం బురికొల్పి యుదమునకు సన్నద్ధము చేయుచుండిరి.

కడమ తురుష్క సైన్యములువచ్చి యీవైపున రామరాజుతోఁ బోరుచుండఁగనే కృష్ణకావల దిగువడియుండిన గోల్కొండ నవాబును, అతని సైన్యములును వచ్చి హిందువుల పైనం బడిరి.

హిందువుల సైన్యములవలెనే ఆ నల్గురు నవాబుల సైన్యములును మూఁడు భాగములుగా విభాగింపఁ బడెను. ఆదిల్షాహా తిరుమలరాయని, గోల్కొండ నవాబు వేంకటాద్రిని, అహమ్మద్‌నగరు బేదరు నవాబులు రామరాజును, ఎదుర్కొనిరి.

పోరు ఘోరంబాయెను. సూర్యోదయమగుచుండెను. ఉభయ పక్షములయందును వీరుల హృదయములు పొంగి పొరలుచుండెను. పెళపెళలు, తళతళలు, లోకమెల్ల నిండిపోయెను. కత్తులప్పుడప్పుడే పొడచూపుచున్న సూర్యుని కిరణములందు విశుభ్రకాంతులచేఁ బ్రకాశించుచుండెను. సేనానాయకులు నడిపినట్లె భటులు పర్విడుచు నొండొరులందాకుకొనుచు పరాక్రమములం జూపుకొనుచుండిరి. పూర్వవైరముగల యోధులొండొరులందార్కొని పౌరుష సూచక వాక్యములు పల్కుచుఁ దిట్టుకొనుచు స్వేచ్ఛగా యుద్ధమునం బ్రవర్తించి తలలను నఱకుకొనుచుండిరి.

నిముసములోపల రక్తము కాల్వలుగట్టెను. ఏఱులై పాఱఁజొచ్చెను. నదులాయెను. మహాప్రవాహ రూపము

నొందెను. అందు భటుల తలలు, మొలలు, కాళ్ళు, చేతులు ముక్కలు, మూపులు, వీపులు, తేలుచుండెను.

ఆకసమున స్వేచ్ఛారూపముగల దేవతలు సిద్ధులు, గంధర్వులు తదితర దేవయోని విశేషులును వచ్చి యా సమరము బత్తులరూపమునం దిలకించు చున్నారన్నట్లు కాకులు గ్రద్దలు రాబొందులు మొదలగు పక్షిజాతులు సండి సూర్యకిరణ ప్రసారమునకుంగూడ నభ్యంతరము కల్గించు నట్లుండెను.

భటులను భటులు, యోధులను యోధులు, పరాక్రమ వంతులను బరాక్రమవంతులు, శూరులను శూరులు, ధీరులను ధీరులు, సేనాపతులను సేనాపతులు, పిన్నవారిని పిన్నవారు, పెద్దవారిని పెద్దవారు మారొ్కనుచుండిరి. ప్రచలత్ కృష్ణ మహీధ్ర పంక్తుల నధఃకరించుచున్న మహాకరీంద్ర రాజముల ఘీంకృతులు మిన్నుముట్టి, మన్నుందట్టి దిక్కుల కెగఁబాకి యుద్ధభటుల కర్ణపుటములం జల్లులుపోవు నట్లుచేసి పిఱికివారికి భయంబు నాపాదించుచుండెను. గండశిలలవలె దుర్భేద్యములగు నా యేనుంగుల కుంభస్థలము లుత్తమ సేనానాయకులయు, యోధులయు, భటులయు భయంకరములయిన ఇనుపగదల దెబ్బలచేతను, మందు గుండు సామానుల చేతను బగిలి నేలపైనం బడుచుండెను. విరిగి పడుచున్న పర్వత పంక్తులగతి యేనుంగులు పీనుంగులయి నేలపైనం బడుచుండెను.

విధూతానేక మహాయోధ శిరస్సమూహములయిన యుత్తమయోధులచేఁ బ్రయోగింపఁబడిన నిశితశర పరంపరలును, ఖడ్గపరంపరలును, విశ్వవిఖ్యాత శౌర్యపరాక్రమధనులయిన సేనాపతులయు, యోధులయు శిరంబులను నిముసములోఁ ద్రుంచివేయుచుండెను. కొంద ఱశ్వికులు బాకు లీటెలం గైకొని విజృంభించి రౌతులం బొడుచుచుండిరి. ఆ పడిన రౌతుల శిరమ్ములనుండియు, దేహమ్ములనుండియుఁ బ్రవహించుచున్న రక్తముచేఁదడిసి తెల్లనియుత్తమాశ్వములెల్ల నెఱ్ఱంబడుచుండెను. మహావీరుల లోచనములు రక్తకాంతి విభాసురములై భయంకరము లగుచుండెను. పేరువడిసిన వీరులెల్లరు నొండొరులం దాకికొనుచు సత్యుత్సాహమునం బోరాడుచుండిరి. భటులశిరములు కెందామర పూబంతుల గతిఁ బ్రకాశించుచు నేలపైనంబడుచుండెను.

శత్రుహృదయ విదారణాతిదక్షదారుణ శతఘ్ని వ్రాతప్రోద్భవానూన భయంకర నిర్ఘోషములు దశదిశాంతరప్రదేశములు నిండి లోకమున కెల్లం జెవుడు కూర్చుచుండెను. ఒకొక్కకఫిరంగి బ్రద్దలై సమీపస్థానేక భట గజ హయాదుల జీవములం గొనుచుండెను!

తుపాకులలోఁ దోటాలుపెట్టి కొందఱు ప్రయోగించుచుండిరి. కొంద ఱాయుధములం బారవైచి గ్రుద్దుకొనుచుండిరి. మఱికొందఱు తన్నుకొనుచుండిరి. ఇంక కొందఱు పొడుచు

కొనుచుండిరి. కొందఱు పర్వెత్తుచుండిరి. కొందఱు వారి వెంటఁబడి తరుముచుండిరి. కొందఱితరులంజుట్టుబట్టిలాగుచుండిరి. మఱికొందఱు లాగఁబడుచుండిరి. కొందఱు బాహువులతోఁ బోరుచుండిరి. కొందఱుక్రోధావేశమున నితరుల బొమ్మల పైనెక్కి వక్షస్థలమ్ములంజీరి ప్రేవులంజించి తమకు జంద్రెము లుగాఁ జేసికొని ద్వితీయ నృసింహావతారులై ప్రవర్తించు చుండిరి.

రణశిక్షకుశలులగు కొంద ఱితరులు తమ్ముంగొట్టు దెబ్బల నన్నింటిని దప్పించుకొనుచు వెనుకకు ముందుకు ప్రక్కకుఁ దిరుగుచు, ఇచ్చవచ్చినవిధాన నల్దిక్కుల మసంగి భటుల తలలను జిత్రచిత్ర ప్రకారములఁ బంటపైరులఁగోసిన చందానం గోయుచుండిరి. బట్టులు వరుసలుగఁగూడి వీరుల యుత్తమగుణములను శౌర్యధైర్యములను గానముచేయుచు వారి భటులరక్త నాళములయందు నూత్నరక్తముం బ్రవహింపఁ జేయుచుండిరి.

ఆంధ్రదేశ మాతయొక్క విశుభ్రయశ స్సంపదలను వృద్ధిఁ బొందించుటకుఁగాను పూలబంతుల నొసంగునట్లు తమ శిరంబుల నొసంగి త్రిలింగరాజ్యలక్ష్మిని విస్తరింపఁజేసి, యా రాజ్యమందు దురుష్కులు కాలు పెట్టకుండునట్లు కావించి, రాజ్యములుచేసి సేనానాయకత్వములను వహించి, మంత్రి పదవులంబడసి యాంధ్ర భూమియందుఁబూజ్యతను, ఉత్కృష్ట

స్థానమును నాఁడును నేఁడును వహించిన కమ్మ, వెలమ, రెడ్డి నాయకుల యశస్సా యుద్ధభూమియందు స్తుతి పాఠకులచేతను బట్టులచేతను బాడఁబడుచుఆయుద్ధవీరుల దేహములను మఱచునట్లు చేయుచుండెను. వారి పౌరుషము, బలము, తేజమునూత్న జవ సత్వములను దాల్చుచుండెను.

ఆ వీరుల కప్పుడు తండ్రులుగాని తల్లులుగాని పిల్లలుగాని మఱేదిగాని స్ఫురించుటలేదు. 'స్వదేశ రక్షణ. స్వదేశ రక్షణ' యని వారి హృదయములు జపించుచుండెను. వారి శరీరములోని, ప్రతి నాళమునందును శౌర్యము స్ఫురించుచుండెను.

తురుష్కు లెల్లరును 'మహమ్మదీయమత రక్షణము. మహమ్మదీయమతరక్షణ' మని మంత్రించుచుండిరి. హిందువులను నాశముచేసి పవిత్రమైన తమ మతమును రక్షింపుమని అల్లాను బ్రార్థించుచుండిరి. కాఫరులను జంపి స్వర్గలోకమును బొందుఁడని కొంద ఱితరులను బ్రోత్సహించుచుండిరి. మఱి కొందఱు అల్లా తమకుం బ్రత్యక్ష మయ్యెననియుఁ దమకే విజయము సంప్రాప్తమగునని సెలవిచ్చినాఁడనియుఁ జెప్పి మహమ్మదీయుల హృదయములను సంతోష తరంగములయందు మున్గునట్లు చేయుచుండిరి.

యుద్ధములు మానవులకీశ్వరుఁడిచ్చిన శాపములని చెప్పవచ్చును. లక్షలు లక్షలుగ జనులు నశింతురు. దేశమున

బందిపోట్లు హెచ్చును. అరాజక మగును. కోట్లకుకోట్లు ధనము వ్యయ మగును. దేశములో నెలకొనియున్న శాంతి నశించును.

కొందఱకుఁ గాళ్ళు పోయినవి. మఱికొందఱకు వేళ్లు తెగినవి. కొందఱకు ముక్కులు చెక్కలైనవి. కొందఱకుఁ బాదములు పాడయినవి. కొందఱకు తొడలు తెగినవి. కొందఱు హస్తములు పోగొట్టుకొనిరి. పాపము! వారిబాధలంజూడుము! కొందఱు గిలగిలమని కొట్టుకొనుచున్నారు. కొందఱు తెగిన యంగములవలనం గల్గినబాధ సహింపలేక తమకుఁ దామే పొడుచు కొని చచ్చుచున్నారు.

ముప్పదియేడవ ప్రకరణము

ఆదిల్షాహా పరాభవము

వీరుల చరితములు భాషణములు మనలను పులకాంకితులం జేయును. వారి పరాక్రమమును గండ్లారంజూచుట తటస్థించునేని మనమేమగుదుమో వర్ణింపంజాలము. ఇపుడా యుద్ధమునం దెవరెవరిం దాకొని యెట్లెట్లు సమరమును జేయుచున్నారో చూతము.

ఆదిల్షాహా తిరుమలరాయల పక్షములు రెండు నొండొంటిం దాకినవి. కొంతవఱకు నిరుపక్షములవారును సమానముగాం బోరిరి. ఆంధ్రవీరులు ప్రాణముల కాశింపక శత్రువుల పయింబడి చేతికివచ్చినట్లెల్ల నఱకుచుండిరి. ఆదెబ్బలకుం దాళంజాలక కొంతసేపయిన తరువాతం దురుష్కులెల్లరును జెల్లాచెదరై పోవుచుండిరి.

ఆదిల్షాహా అదిచూచి సహింపనోపక వచ్చి తనసైనికులం బ్రోత్సాహముచేసి మరల శత్రువులమీందికిం దోలుచుండెను. ఇరుపక్షములందును బ్రధాన వీరశిఖామణులు పెక్కురు గతించిరి. భటుల పోకకు లెక్కలేదు. వందలు, వేలు, పదివేలు, గతించిరి.

ఆదిల్ శాహా సైన్యము నాల్గుమూలలను దిరుగఁ జొచ్చెను. ఆ సమయమున నతనిని దిరుమలరాయ లడ్డగించెను. ఆదిల్ శాహాను గాపాడవలయునని పెక్కండ్రు తురుష్కులుచేరి ప్రాణముల నొసంగుచు దిరుమలరాయని సమీపించుచుండిరి. హిందూయోధులు వారి నడ్డగించి తరుముచుండిరి. అచ్చటకు రాధాకుమారుఁడుచేరి శత్రువుల తలలను బంతులు నఱకినట్లు నఱకుచుండెను. తిరుమలరాయలు గొట్టు దెబ్బల నన్నింటిని ఆదిల్ శాహా సహించుచు నతనితో ఘోరముగాఁ బోరుచుండెను. కాని వేంకటాద్రి యతని యేనుంగుం జంపివైచెను. అతఁడు క్రిందికిదుమికి ప్రాణములను సంరక్షింపం బూని పర్విడుచుండెను.

తిరుమలరాయ లతనింబట్టుకొని 'ఓరీ! పాపాత్ముఁడా! హీనుఁడా! కుక్కా! నిన్న మొన్నటివఱకు 'తండ్రీ! తండ్రీ' యని మా యన్నగారిం బిలుచుచు శత్రువులతోఁగలిసి నేఁడు యుద్ధమునకు వచ్చితివా? నేఁటితో నీ పాపములు సర్వము తగిన ఫలము నందుచున్నవిలే. నీవంటి పితృద్రోహులకుఁదగిన శిక్ష యీశ్వరుఁడు చేయకుండునా? అది యీలోకముననే నీకు సిద్ధించుచున్నది. విజయనగర సామ్రాజ్యముచేసిన సాయమువలనఁ బెక్కుయుద్ధములలో విజయంబుంగాంచి యింతవాఁడవై యిట్టి ద్రోహముంజేయుదువా? మాతృద్రోహీ! ఇదిగోఁ జచ్చితివి' అని ఖడ్గమును బైకినెత్తెను.

కడసారి ప్రయత్నముగా నతఁడొకసారి తన ఖడ్గమును విసరెను. కాని అది వమ్మాయెను.

అతని కనులనుండి నీరు స్రవించెను. ప్రాణముపోవునని యతఁడు లోలోననేడ్వసాగెను. ఏమిచేయుటకును దోఁచలేదు. అతఁడు చేసిన ద్రోహములను, పాపములను నతండు స్మరించెను. దుఃఖించుచుండెను. ఈ యుద్ధము తనకొఱకే వచ్చెనా యేమి యని యతఁడు పరితపించుచుండెను.

అతని సైన్యములన్నియు నావలకే పాఱిపోయెను. కాని యింతలో నొక తురుష్కవీరుఁ డచ్చటికి పరుగెత్తివచ్చి యా తిరుమలరాయుని హస్తము నున్నట్లుగాఁ దెగనఱికెను. క్రేటుతిన్న పెద్దపులివలె రెండవచేతం గత్తింగైకొని యా తురుష్కుఁ బొడిచి విజృంభించెను. ఇంతలో, ఆదిల్ శాహా పాఱి పోయెను.

రాధాకుమారుఁ డతనిని వెంబడించెను కాని యింతలో నతని నొకతురుష్కయోధుఁ డడ్డగించెను. రాధాకుమారుఁ డతనితల నొక నిముసములో స్వకీయతీక్ష్ణకరవాల ధారకర్పణముచేసెను. అతనిమూర్తి తేజోవంతమైయుండెను. ఆ నాఁడు నిజముగాఁ బ్రపంచమెల్లనుం గలిసివచ్చినను అతనిం జయించుట దుర్లభముగా నుండునట్లుండెను. అతనిశరీరము రక్తసిక్తమై యెఱ్ఱగాఁబ్రకాశించుచుండెను. కన్నులెఱ్ఱగాఁజింత

నిప్పులవలె నుండెను. సింహముంజూచి పాఱిపోవు లేళ్ళవలె శత్రువులు పారిపోవుచుండిరి.

తిరుమలరాయలు విజృంభించెను. ఆంధ్రయోధులు విజృంభించిరి. హిందువుల శక్తి తురుష్కులకుం దెల్లమాయెను. ఒక్కనిముసములోఁ దురుష్కవీరులు భటులు సేనాధిపతులు ప్రాణములం దక్కించుకొననెంచి యిచ్చవచ్చినట్లు చెట్లకు, పుట్టలకు, గట్టులకు నల్దిక్కులఁబర్విడిరి. రక్తధారలు వెల్లువలై పారుచుండెను.

ముప్పదియెనిమిదవప్రకరణము

విజయము

భారతయుద్ధమున భీష్మునింగూర్చి చదివితిమి. కాని యా భారత పితామహునికంటె నెక్కుడువాఁడు తరువాత జన్మింపనేలేదని పెక్కురు పేర్కొనుచున్నారు. కాని తలికోట యుద్ధమున మధ్యందిన మార్తాండునివలె ప్రకాశించు రామ రాజుం దిలకించిన వారెవరు నా మాటలను నమ్మఁజాలరు. అతని కిప్పు డెనుబదేండ్లుండును. కాని యౌవనుని విధమున విజృంభించి యా యుద్ధమున శత్రు సంహారముంజేయ సైనికు లను యోధులను బ్రోత్సాహించుచున్నపుడా దివ్యపురుషుని మనము చూచితిమేని మన మే స్థితిని వహింతుమో యీ శ్వరుని కెఱుక.

విజయ సింహుఁడు నాఁడు చేసిన యుద్ధమును సరిగా స్వర్గమునందుండు దేవతలే వర్ణింపఁజాలరు. ఎక్కడఁజూచిన నతఁడే. ఎక్కడ విన్ననతని పౌరుషమే-ప్రతాపమే- తేజమే. నాఁడు విజయసింహుఁ డొక్కఁడుకాడు. ముగ్గురు, నల్గురు, పదుగురు, నూఱ్గురు వేయిమంది—ఏమూలఁజూచిన నతఁడే.

అతఁడు శత్రువుల సేనాధిపతులను యోధులను అతిక్ర మించెను. భటులను ద్రుంచెను. గజములను సంహరించెను. యావనుల హరించెను.

ఇట్లునిరాఘాట పరాక్రమమున మించి యతఁడు అహమ్మద్ నగరు నవాబుపైఁబడెను. శత్రువులందఱు చెల్లా చెదరయి పోయిరి. అతనితోఁగూడఁ గొందఱు యోధులుండిరి. ఆయోధులు శత్రుపక్షమువారి యోధులతోఁబోరందొడంగిరి. విజయసింహుఁ డహమ్మద్ నగరునవాబుపై కింబోయెను. అతఁడదిచూచి పాఱిపోయెను.

అహమ్మద్ నగరు బేదరు నవాబుల యోధులలో సాలబత్ జంగు, హుసనల్లీ, ఇస్మాల్ ఖాఁ మొదలగు వారు విజృంభించి హిందువుల నూఁచకోతకోసిరి.

కాని విజయసింహ సాలబత్ జంగులకు ఘోరయుద్ధం బాయెను. సాలబత్ జంగు విజయసింహునిమీఁది కెగిరి యొక పోటు దీర్ఘఖడ్గమునం బొడిచెను. అది యతని హస్తమునం దగిలెను.

ఆ దెబ్బతో మూర్తీభవించిన పౌరుషరాశియోయన నతఁడాతనిపైఁ బిల్లపిడుగువలె నెగిరిపడి గట్టిగాఁజుట్టుకొని బంధించివైచెను. అతఁడు తప్పించుకొనఁజూచెను. కాని విజయసింహుఁడతని శిరముం దునిమెను.

రామసింహుఁడనుమఱియొక హిందూ సేనాని వాహసనల్లీ పైకి విజృంభించెను. చాలసేపు వఱకు నా యిరువురుంబోరి తుదకు కీర్తిశేషులైరి. తురకల సేనానాయకులెల్లఁజచ్చుటఁ జూచి యాభటులు భయపడి పారిపోయిరి. ఈ పక్షమునం గూఁడ హిందువులకే విజయము సంప్రాప్తం బాయెను.

ముప్పదితొమ్మిదవప్రకరణము

స్వామిద్రోహము

ఇట్లంతటను హిందువులకే విజయములు తటస్థించుటం జేసి వారికి గర్వము కొంచెము హెచ్చెను. పైన వారికాయాసమును హెచ్చెను. శత్రువుల సైనికుల నెంత నఱికినను జీమల బారులవలె నింకను వచ్చుచుండిరి. విధివిరామము లేక యుండెను.

రాజ్యాంగ పాలనము మిక్కిలి కష్టమైనది. రాజులు తామేర్పఱచుకొను మంత్రులు సేనాపతులు మొదలగు వారిని మిక్కిలి యోజించి మఱి యుద్యోగములలోనికిం జేర్చుకొనవలయును. సామాన్య భటులలోఁ గొలదిపాటి వ్యత్యాసము లుండినను అంత కష్టముకలుగదు. కాని గొప్పయుద్యోగములు పౌరుషవంతులు జ్ఞానవంతులు స్వదేశాభిమానులు కాకయున్నచో దేశమునకెల్లను గొప్ప నష్టము సంభవించును. మంత్రులను సేనాపతులను నిర్ణయించుటయందే రాజ్యముయొక్క మంచి చెడ్డలు శుభాశుభములు నిల్చియుండును.

ప్రతాపసింగు పౌరుషవంతుఁడు ధైర్యవంతుఁడేకాని విషయలంపటుఁడు. నూర్జహాను ముఖ సుధాకర మండలముం

జూచినంతనే యతని హృదయము నీరైపోయెను. అతఁడు యుద్ధమునకుం బోవగడంగెను. ఆ సుందరి విగ్రహ మతని ముందు నిలిచెను. అతని కాళ్ళు మఱి చలింపలేదు. అతఁడిఁక యుద్ధభూమికి నడువ లేకపోయెను. పాపము! ప్రతాపసింగు వెంటనే తగిన ఫలము ననుభవించెను. అతని వర్తనము వేంకటాద్రికిం దెలిసెను. అతని హృదయము తీక్ష్ణకోపాగ్ని జ్వాలాదగ్ధంబై యుడుకుచుండెను. తోడనే నూర్గురు భటుల నంపి యాతని నున్నట్లు తీసికొనిరండని యాజ్ఞాపించెను. వారు పోయి కర్తవ్యమును తెలియంజేసిరి. ఆతఁడు నిరాకరించినం బ్రయోజనము కలుగఁజాలదు. వారితోఁగూడి వేంకటాద్రి కడకుంబోయెను. అచ్చటఁగల యోధు లెల్లరును అతని వర్తనముం ద్వేషించిరి,దూషించిరి. వేంకటాద్రి యిట్లనెను.

'ఛీ! నీచుఁడా! స్వదేశాభిమానమును విడిచి శత్రు వగు గోల్కొండ నవాబు వారించినంతమాత్రమున యుద్ధము నకు రాకుండుట నీ కుచితమేనా?

చిన్నప్పటినుండియు నీకు సకల సంపదలను సర్వభోగ భాగ్యములను ఇచ్చి గొప్ప యుద్యోగమును గౌరవమును గల్గఁ జేసిన రామరాజ చక్రవర్తి యెడంగల భక్తి యెల్ల నేమిచేసి తివి? గోల్కొండ నవాబు కూతును నీ కిప్పించినదెవరు? ఆ విశ్వాసమేని లోపల నుంచుకొనవలదా? ఇట్టి విశ్వాసహీను నేమి చేయవలయునో నీవే చెప్పుము?'

ఆమాటలు వినఁగనే ప్రతాపసింగు హృదయమునఁ బశ్చాత్తాపము జనించెను. క్రోధము హెచ్చెను. అతని తప్పు నతనియంతరాత్మ యొప్పుకొనెను. అచ్చట యోధులు సేనాపతులు గలరు. వారలందఱ ముందట్టి మాటల ననిపించుకొని బ్రదుకుటకంటె నీచత మఱియుండఁజాలదని తలచెను. అతని కన్నులనుండి నీరు బొటబొటంగారుచుండెను. 'అయ్యో! నేను మాతృదేశ ద్రోహిని. పాపాత్ముఁడను. హీనుఁడను. స్వామిద్రోహిని.—'అని తోడనే తన ఖడ్గమునుదీసి కంఠమునం గ్రుచ్చుకొని ప్రాణములు విడిచెను.

కాని యతఁడు యుద్ధభూమికి రాకయుండుటవలన వేంకటాద్రి సైన్యములో నొక గొప్పభాగము నష్టమును వహించెను. సైన్యాధిపతులులేని సైన్యములు నాయకుఁడులేని రాజ్యములవంటివి. యజమానులు లేని గృహములవంటివి. చక్రములులేని శకటములవంటివి. అట్టిస్థితియే వేంకటాద్రి సైన్యమునకును గల్గెను. అదిచెల్లా చెదరగుచుండెను.

ఈతని సైన్యములు మధ్యభాగమున నున్నవని మన మెఱుంగుదుము. ఆభాగముననే తురుష్కులు ఫిరంగలనుభూమిలో నమర్చియుండిరి. ఆఫిరంగుల దెబ్బలచేతను, వాని మహాగ్ని జ్వాలలచేతను, పెక్కువేలమంది జనులొక్కపరి నాశమందిరి.

ఇదివఱకు సైన్యము మూఁడుభాగములనియు నందు తిరుమలరాయ రామరాయలకు విజయము సిద్ధించెననియు

మనమెఱింగియుంటిమి. ఇప్పుడు విజయమునందిన తిరుమల రాయ, రామరాజ చక్రవర్తు లిరువురు సేనలతో గూడవచ్చి వేంకటాద్రి పక్షమునం జేరిరి. తురకలును అల్లీ యొక్క భాగ ముగాఁ జేరిరి. తురకలును హిందువులునుగూడి యిట్లు జయకాం క్షులై ఘోరముగాఁ బోరాడుచుండిరి. అచ్చటిసైనికులును యోధులును ప్రపంచమును మఱచియుండిరి. వీరులు యథే చ్ఛా విహారంబుచేయుచు శత్రువులను, అడ్డమువచ్చిన తమ వారింగూడ నఱికివైచుచుండిరి.

చక్రధర కృష్ణసర్పము రామరాజ చక్రవర్తిని మ్రింగి వేయఁజూచుచుండెను. ఇంతవఱకును రామరాజునకా ఘోర సర్పముయొక్క స్థితి తెలిసినదికాదు. అందుచే నతఁడునమ్మియే యుండెను. చక్రవర్తి మావటివాండ్రనుగా నిరువుర తురక లను చక్రధరుఁడు తెచ్చియుంచెను. అదియతఁడు కనిపెట్ట లేదు. ఇతరు లెవరును కనిపెట్టినట్లు మనకుందోఁచుటలేదు.

ఒక యోగిమాత్ర మెప్పుడును రామరాజు వెనువెంటనే వచ్చుచుండెను. అతఁడు నిముసమైన నెడబాసి యుండుట లేదు. చక్రధరుం డది కనిపెట్టియుండవచ్చును. కాని కాలమె ల్లప్పుడును సరిగానడువదు. ఆ యోగి తనలో నేమను కొనెనో కాని ముందుకు నాల్గడుగులు వైచి విజయసింహుం బిల్వఁ బోయెను.

ఆయోగి కాలుందీసి ముందుఁబెట్టగనే రాజుగారి మాటి వాండ్రకు చక్రధరుఁడేదో సంజ్ఞయొక్కటి చేసెను. ఆసంజ్ఞను దైవ వశమున రామరాజు చూచెను. కాని వ్యవధి లేదు. వెంటనే ఘోరఖడ్గమొకటివచ్చి యాతని వెన్నెముక ప్రక్కందాఁకి గొప్పగాయముచేసెను.

రామరాజు స్పష్టముగాఁ జక్రధరుఁడు చేయుసంజ్ఞను జూడఁదటస్థించుటం జేసియు, వెంటనే యాతఁ డనుకొన్నట్లు వ్యవధిలేకుండఁ దనకు ఖడ్గప్రహారము తగులుటం జేసియు, చక్రధరుని సంజ్ఞయొక్క అర్థమును సంపూర్ణముగ గ్రహించెను. కాని నిముసములో చక్రధరుఁడాస్థలమున లేకుండఁబోయెను. అతఁడే దారి నెట్లుపోయెనో ఆకష్టకాలములో నెవరును గన్పెట్టఁజాలరైరి.

దైవికమను నత్యద్భుతశక్తియొకటి కలదు. దాని తత్వమును మన మెఱుంగము. కాని యొక్కొక్కప్పుడు కలనైన మనము తలంపని కష్టములెల్ల మనకుఁ గల్గును. మఱియొకవేళ కాఱుమేఘములట్లు క్రమ్ముకొనియున్న మహాకష్టపరంపర నిముసములో మాయమై పోవును. అదెట్లెందువలన సంభవించునో మనకు గోచరముకాదు.

ఇంతలో దైవవశమున రామరాజెక్కిన యేనుగు బెదరెను. అది యతనిం బడద్రోసెను. అతఁడు నేలపైనంబడెను. అతని చుట్టును హిందువులును దురకలును గుమిగూడు

చుండిరి. రెండు కక్షలకును పోరుజరుగుచుండెను. ఒక వాఁడి యగు ఖడ్గమెగిరి రామరాజుతలపైన తేఁడింకను లేవకమున్నే పడఁబోవుచుండెను. కాని యింతలో ఖడ్గముతోఁగూడ నొక తురుష్కుని చేయి తెగి నేలపైనం బడెను. ఆ కొట్టినదెవరు? విజయసింహుఁడు!

అతనివెంట యోగియుండెను. ఆయోగివెంట మతి యొక యౌవన వీరుఁడుండెను. రామరాజుం జంప సిద్ధముగా నున్న తురుష్కుని హస్తమును నఱికినందులకుఁ గోపించి మతి యొకతురుక విజయసింహునిపైన ఖడ్గమును వెనుక ప్రక్క నుండి విసరెను. ఆ దెబ్బవచ్చి యతని యెడమమోచేతి పై భాగమును రెండుతుండెములుగాఁ జేసెను.

ఆ చేతివంక నావీరుఁడు చూచుకొనఁగానే అతనికిఁ జౌరుషము హెచ్చెను. తీండ్రించుచున్న యుత్తమ హార్యతుముగతి నతఁడు విజృంభించెను. అతని కనులు రక్తమయములాయెను. అతఁ డాగాయమునకు గట్టుగట్టి మరల తురుష్కసేనపైన ద్విగుణీకృతమైన పరాక్రమమునం గవిసెను. ఆమూర్తి భయంకరము. కాలానల జ్వాలాసన్నిభము. అతఁడపుడు రెండవ రుద్రునివలె నుండెను. కాని యతనికిం గ్రమక్రమముగా నాయాసముహెచ్చెను. ఒక తురుష్కవీరుఁడువచ్చి తన ఖడ్గమును సరిగాఁబ్రక్కనుండి యతని కంఠముపైన విసరెను. ఇంతలో హిందూయౌవన పురుషుఁడొకఁ డా దెబ్బను

తానుకాచుకొనెను. పాపమతనికిం బలమైనగాయము తగిలెను. ఆ యిరువురును మూర్ఛిల్లిరి. శ్రీధరుఁడు వారినఁటనుండి తప్పించివేసెను.

రామరాజును మూర్ఛిల్లెను. అతనిని యోగి రక్షించి దూరముగాఁ గొనిపోయెను. కాని రామరాజు బ్రదుకునట్లు తోఁచలేదు.

ఇంతలో 'రామరాజుచచ్చె. రామరాజు చచ్చె' అని తురుష్కులు కేకలిడిరి. హిందువులు నిజముగా నతఁడు చచ్చెననుకొనిరి. తురకల కేకలును ఆర్పులును మిన్నుముట్టుచుండెను. క్షణములో సైన్యము నాల్గుమూలల నా వార్త వ్యాపించెను. హిందువులు చెల్లాచెదరయిపోయిరి. కొందఱతని కొఱకు వెదకుచుండిరి. తురుష్కులు వెంటఁబడి నఱకుచుండిరి.

తిరుమలరాయ లా వార్తను వినఁగనే సహింపనేరక అతనిం జూడవలయునని రామరాజున్న వైపునకు రాఁదొడంగెను. అతనింగూడ మోసపుచ్చి తురకలు నఱికివేసిరి.

అన్నగారి చావు తెలిసి వేంకటాద్రికూడ నతనింజూడ వచ్చుచుండెను. అతని నొకతురుష్క యోధుఁడు వెంబడించెను. ఆ యిరువురును ఘోరముగాఁబోరిరి. ఆ తురుష్క యోధుఁడు గతించెను. కాని మఱియొకఁడువచ్చి వేంకటాద్రి తలపైన నొకపెద్ద దెబ్బకొట్టెను. అతని తల రెండుప్రక్కలాయెను. శక్తితగ్గుచుండెను. అయినను సహించి యాతురకం

గూడఁ దెగనఱికెను. కాని యిఁకఁ దానెట్లును జీవింపనని యెఱిఁగి తురకలచేతఁ జావనిచ్చగింపక ఖడ్గముతోఁ బొడిచి కొని చచ్చెను.

రాధాకుమారుఁడు కూడ దెబ్బలుతిని పడిపోయెను. అతని నాళ్ళనుండి రక్తము ప్రవాహ రూపమునంబోవుటచే నతనికి నీరసము హెచ్చాయెను. భూమిపై స్మృతితప్పి పడి యుండెను. అటిస్థితిలో నతని నొక యావన హిందువుఁ డెచ్చటికో తీసికొనిపోయెను.

సేనాధిపతుల మరణముచేతను విజయసింహుఁడు కన్పడ కుండుటచేతను సైన్యములు చీకాకుపడి విచ్చలవిడి సంచ రింపఁజొచ్చెను. తమరాజులు గతించిన వెన్కఁబోరాడిన నేమి ప్రయోజనమని కొందఱు సన్యస్త శస్త్రులైరి. మఱికొంద ఱుత్సాహ రహితులై పారిపోఁదొడంగిరి. నాయకులు లేరు. రణరంగము—యుద్ధవిముఖత—ఇఁక తురుష్కకరవాలధార హిందూసైనిక నికాయములనేల నేలపాలు చేయదు.?

ఒక్క నిముసములో హిందువులకు సిద్ధింపనున్న సంపూర్ణ విజయము సంపూర్ణ పరాజయముగాఁ బరిణ మించినది.

నలువదియవ ప్రకరణము

తరువాత

మన సంపదలు శాశ్వతములుకావు. మన విభవములు శాశ్వతములుకావు. ప్రపంచమునందలి దృశ్యపదార్థము లెల్లఁ బరిణామాంతరముల నందుచుండును. మనోహరములై, శీతలములై, సరసజన హృదయ రంజకములయిన శరత్కాల చంద్రికలు నిల్వవు. యౌవనము వృద్ధత్వమువలనం బరాజయము నందును. దివ్య భవనములు సౌధములు దివ్యనగరములు— ప్రపంచమందలి సమస్త దివ్యవస్తువులు నశించినవి. నశించుచున్నవి. నశింపనున్నవి. భాషలు నశించినవి. మార్పుంజెందినవి. చెందుచున్నవి. కాని మన హ్రస్వదృష్టి కవి యెల్లను గోచరింపవు. మనకందఱకు నొకపరిణామ కాలముకలదు. నీవు శాశ్వతముకాదు. నేను శాశ్వతముకాదు. ఎవరును శాశ్వతము కాదు.

మధ్యాహ్నము గతించెను. సూర్యుఁడిపుడు పూర్వమువలె తీక్ష్ణముగాలేఁడు. ఆకసము నిర్మలముగా నుండెను. దినము పరిణామ మందుచుండెను. చేయాడకున్నది. నోరాడకున్నది. కనులనుండి—వచ్చుచున్నవి.

నాఁడు శృంగారపుర సమీపమునందున్న యొక యుట జమున రాత్రిపూట విజయ సింహుఁడు స్మారకము తప్పి యున్నప్పుడు మన కతని సమీపమున నొక దివ్య సుందర విగ్రహము కనుపట్టినది. ఆ మంజుల విగ్రహము—ఆ మనోహరవిగ్రహము ఎవరో మీ కిపుడు జ్ఞప్తిలేదా ?

పాపము! రాధా కుమారునిగతి యేమైనది? అతఁడు యుద్ధ మధ్యమునఁ బడిపోవుట మనమెఱుంగుదుము. అతని నొక యౌవన పురుషుఁ డటనుండి గొంపోవుచుండ మనము చూచితిమి.

ఆ పురుషుఁడెవడు? ఆ కోమల శరీరము, ఆకుటిల కుంతలములు, ఆ వాలుచూపులు, అతఁడు నిజముగా పురుషుఁడేనా? అతని విక్రమమును మనము కండ్లారఁ జూచితిమి. అట్టి శక్తి పౌరుషము, విజృంభణ, అక్కడ నే పురుషులకుం గూడలేదే? కాదు—నిశ్చయముగా ఆ విగ్రహము స్త్రీ విగ్రహము. ఆమె స్వర్ణకుమారి. ఆ నాఁడు జగన్మోహినీ స్వర్ణకుమారులు తమ భర్త లనుమతింపమిచే నింటనేయుండ సమ్మతించిరిగదా? యుద్ధమునందుఁ దమభర్తలు కేమియగునో అనునాతురత యాసుందరీమణు లిరువుర కతిశయించినది. వారింటనుండఁ జాలకపోయిరి. ఆ వీరసాధ్వులు, ఆ వీరవనితలు—ఇట్లు పురుషరూపముల వచ్చి తమభర్తల వెనువెంటనే సంచరించుచుండిరి.

స్వర్ణకుమారి రాధాకుమారుని యుద్ధమునుండి కొంపోయి యొక శిబిరమునం జేర్చెను. అందు దెబ్బతిని పడియున్న జగన్మోహినీ విజయ సింహులుండిరి. ఆమె పోవునప్పటికి వారికి స్మృతి తెలియలేదు. వారి నట్టి స్థితిలో కన్గొను నరికామె గుండెలు పగిలెను. నీరయిపోయెను. ఆమెకుఁ బై ప్రాణము పైననే లేచి పోయెను. ఆమె శరీరము నందలి గాయము లెల్ల నా యుద్రేక స్థితిచేఁ బొంగి రక్తముం జిమ్మెను. కొంచెము సేపు పిచ్చి గొణుగుఁడు గొణిగెను. అందర్థము లేదు. క్రమముగా ఉష్ణము చల్లారెను. శీతలమెక్కెను. రాధాకుమారుని పైనంబడి గతించెను.

రాధాకుమారుఁడు కొంచెము సేపటికిఁ గన్నెత్తిచూచెను. అతఁడు స్వర్ణకుమారిం జూచియుండెను. జగన్మోహినీ విజయసింహులంగూడఁ జూచియుండవచ్చును. కొంచెము సేపువఱకు నేమో యోజించెను. అతనికి మాటలేదు. పలుకు లేదు. కన్నులనుండి వెచ్చని బాష్పములు ప్రవహించెను. కంఠమ్ము మూతలు వడియెను. మరల మఱియొకసారి కన్నెత్త లేదు.

జగన్మోహిని యింకను ప్రపంచ మెఱుంగకుండెను. విజయసింహుఁడు కొంతసేపయిన తరువాత కన్నుదెఱచెను. ఎట్టయెదుట దివ్యసుందర విగ్రహము—తనను రక్షించిన యా రాజపురుష విగ్రహముండెను. ఆ విగ్రహము తేజో వంతము

లయిన అలంకారములం ధరించియుండెను. అతఁడా విగ్రహ మునుకండ్లారఁజూచెను. కాని యతనిహృదయమత్యంతదుర్బల స్థితిలో నుండెను. అతఁడెవఁడో తెలిసికొన వలయునని యతని హృదయము వేధించుచుండెను. తన కొఱకై ప్రాణ మర్పించిన యీ పురుషునకుఁ దానేమి ప్రత్యుపకారము చేయగలనా యని అతఁడు యోజింపసాగెను. అతనికి బాధ అంత కంతకు హెచ్చుచుండెను. ఇంతలో నా శరచ్చంద్ర నిభమగు నానన మొక్కపరి కండ్లు తెఱచెను. ఆ చూపు పీయూషమును వర్షించుచుండెను. తెల్ల గల్వరేకులను జిమ్ముచుండెను. శాంత రసము నొల్కుచుండెను. ఆ విగ్రహము తెప్పవాల్పక విజయ సింహునివంకఁ జాలకాలము చూచెను. విజయసింహుని చూపు లాచూపులలోఁగలసెను. అవి సమ్మోళనమై పోయెను. ఆచూపు లితనింగట్టిగా బంధించుచుండెను. అతని కేమియు స్ఫురింపలేదు.

ఆ విగ్రహ మింకను జూచు చుండెను. ఆమె కండ్లనీరు తిరిగెను. అది ధారలై పారెను. ఆధారలు క్రిందికిఁ బ్రవహించి యామె చెవులను నింపుచుండెను. విజయ సింహుఁడు మెల్లగా 'మీ రెవరు' అని ప్రశ్నించెను. కాని మాట్లాడు శక్తి యామెకు లేదు.

ఆమె యొక సంజ్ఞచేసెను. అతఁడది గ్రహించెను. అతని యంగము కంపించెను. పులకాంకిత మాయెను.

'హా! ప్రాణేశ్వరీ! హా! జగన్మోహినీ! హా! నాప్రాణమా! హా! నా ముద్దులగుమ్మా! హా! నారీరత్నమా! హా! త్రిలోకసుందరీ! అయ్యో! నీవేనా నాకొఱకుఁ బ్రాణము లర్పించుచుంటివి? యర్ధాంగీ! ఆంధ్రసామ్రాజ్య రక్షణకొఱకు నీప్రాణముల నర్పించుచుంటివా? నీ ఋణము నెట్లు తీర్పఁగలను? అయ్యో! నీదేహమెల్ల నెట్లు దుర్బలమైనది? రక్తమెల్ల నెట్లునశించినది! హా! అర్ధాంగీ! నీవేకదా నాప్రాణమవు! నీచావు నేనుజూడఁగలనా? హా! ప్రేమైకనిధానమా! నీ మృదుమధురవాక్కు వినంబడదేమి? అయ్యో! యుద్ధమునకు వత్తునని బతిమాలిన వలదంటిని. కాని నీవు రాకమానవయితివి. అయ్యో! సుకుమారగాత్రీ! చంపకదళనేత్రీ! మాట్లాడవేమి?' అని యేడ్చుచు మూర్ఛిల్లెను.

కాని యతఁడు మరల వెంటనే మూర్ఛనుండి లేచెను. ఆమె యొక్క సమస్కృతి చేసెను. విజయసింహుఁడామె బాష్పములం దుడుచుచుండెను. ఆమె యేమేమో సంస్మరించెను. ఒక సంజ్ఞచేసెను. అతఁడది గ్రహించి యొక్కముద్దుఁ బెట్టుకొనెను.

ఆమె హృదయము సంపూర్ణ వికాసమునందెను. ఆ ముద్దామెకుఁ బరిపూర్ణసంతోషము నొసంగెను. ఆమెకండ్లు తోడనే కృతజ్ఞతందెలిపెను. కన్నుల నొకసారి యొత్తి తెరచెను. అతఁడు దుఃఖవివశుఁడాయెను. వా రిరువురి కనుదమ్ము లొక్కపరి ముకుళించెను.

నలువది యొకటవ ప్రకరణము

బుద్ధిసాగరుఁడు

ఆరిపోవనున్న దీపమునకుఁ గాంతి విస్తారమగును. అది స్వభావసిద్ధము. తిరిగి యది విజృంభించి చిరకాలముండునని మనము భ్రమింతుము. కాని యట్లది యెన్నటికిం గూడఁ గాఁజాలదు.

రామరాజట్లు యుద్ధభూమినుండి యెచటికో కొనిపోవఁబడెను. అతనిం గొంపోయినది యోగివరుఁడు. ఆయోగివరుఁడాతని నొకశిబిరమునకుం గొనిపోయి యందుంచి పెక్కుసపర్యలు చేయుచుండెను. సేదతీర్చుచుండెను. కాని స్మృతి రాలేదు. ఇంకను రాలేదు. అతఁడు పాపము వృద్ధుఁడు!

కాని యెట్టకేల కతనికిం గొంచెము స్మృతివచ్చెను. అతఁడు తన జీవితమింకనిల్వదని గ్రహించెను. అతని మానసము చింతాసమాకులమాయెను. అచ్చట నా యోగితప్ప మఱెవ్వరునులేరు. అతఁడొకసారి బుద్ధిసాగరుం జూడవలయునని తలంచెను. తన కోరిక గగనకుసుమము వంటిదని యతఁడు చింతించెను.

మానవులకు హ్రస్వదృష్టి స్వభావసిద్ధము. ఆ హ్రస్వదృష్టి దూరమును యోచింపనీయదు. యోచన లేక యేది

యో చేయుదురు. పిమ్మట విచారింతురు. కాని విచారించిన లాభముండునా? చెడిపోయిన కార్యములు మరల బాగు పడునా? గతించిన వాఁడెన్నటికేని తిరిగి జీవించునా?

అతఁడా యోగి వంక తన దృష్టిని సారించెను. ఆ యోగి ముఖమతనికి నకారణముగాఁ బ్రీతినొసంగుచుండెను. అతఁడా యోగివంకఁ జాలసే పవలోకించెను. 'ఇతఁడే బుద్ధిసాగరుఁడా యేమి?' అని యనుకొనెను 'అతఁడుకాడు' అని తర్కించెను. 'లేనిచో నితనియందు బుద్ధి సాగరుని తీరు చాల కనుపట్టు నేమి?' అని మరల వితర్కించెను.

భ్రమ విచిత్రమైనది. మన మవశ్య మొక పురుషునిం జూడఁగోరు నెడల మన మెచ్చటికేగినను, ఏదిక్కుంజూచినను ఏచెట్టుం గన్గొన్నను, ఏ పుట్టను వీక్షించినను, ఏ మొగముం గన్గొన్నను, ఆపురుషుని ముఖమే యతని లక్షణము లే గోచరించుచుండును. అది మనమనస్సుయొక్క వికారము. అదియే భ్రమ.—

అతఁడిపుడు బుద్ధిసాగరుంజూడ నభిలషించెను. అతడు కట్టెదుటఁ గన్పించుచున్నట్లుండెను. సంశయగ్రస్తుఁడాయెను. మెల్లఁగా నిట్లనియెను.

'అయ్యా! మీ రెవరు?'

ప్రత్యుత్తరమురాలేదు. అతని మనస్సాందోళనము నందుచుండెను. ఆ యోగి హృదయము భేదింపఁబడెను. కండ్లు

జలపూరితములాయెను. కాని అతఁ డంతస్తంభన మాచరించెను.

'అయ్యా! మీరు చెప్పకయున్న నే నాగఁజాలను. క్షమింపుడు.' అనెను.

ఆ యోగి మెల్లగా నిట్లనెను.

'మీ రిపు డెవరికొఱకు నిరీక్షించుచున్నారో అతఁడే యితఁడు'

'బుద్ధిసాగరులా మీరు?'

'అవును' అనెను.

ఆ ముదుసలి చక్రవర్తికి కండ్లనీరు గ్రమ్మెను. ఆనందము—దుఃఖము—పశ్చాత్తాపము అతని ముఖమున వ్యక్తము లగుచుండెను. అతఁడేడ్చెను. 'నన్ను క్షమింపుడు' అని యొక నమస్కారముం జేసెను. వలదని బుద్ధిసాగరుఁడు వారించెను. కాని యతఁడు వినలేదు. ఇట్లనెను.

'అయ్యా? విశ్వాస ద్రోహిని. పాపాత్ముఁడను. నేను సుప్రసిద్ధమగు విజయనగర సామ్రాజ్యమును నాచేతితోఁ బాడు చేసితిని. మీ వంటి విశ్వాస పాత్రులగు మంత్రివరుని మాటలను జెవింబెట్ట నయితిని.

నాయుత్కృష్ట సామ్రాజ్యముం జూచుకొని గర్వించితిని. ఆదిల్ శాహాను నమ్మితిని.—చక్రధరుని నమ్మితిని.—తత్ఫలము నెల్ల ననుభవించితిని.

నాఁడు సభా భవనమున మీరుచెప్పిన వాక్యరత్నము లెల్ల వేదాక్షరములు. అవి జరిగితీరినవి. గతించిన వెన్కఁ జింతించిన నేమి ప్రయోజనము ?


విజయ నగరమువంటి విస్తీర్ణతం గాంచిన సుప్రసిద్ధ సామ్రాజ్యమును ధ్వంసముచేసినందులకు నన్నెంతగా భవిష్యదాంధ్రులును, భారతీయులును దూషింతురోకదా ? నిశ్చయముగా—నే నందులకుం బాత్రుఁడను.

ఏ నాఁడు నిసుమంతకష్టములను ననుభవించి యెఱుంగని నా సామ్రాజ్య ప్రజలెల్ల నెట్టికష్టముల నందుదురోకదా ? దైవమా ! ఎంతటి విపత్తులందెచ్చి నెత్తిపైఁబెట్టితివి ? తురుష్కులపేరునే వినని నా సామ్రాజ్య ప్రజ లిఁక నేమగుదురో ?

అయ్యో ! విజయనగర పట్టణము నేగతి నేమగునో ? ఆ మహా నగరము నాశమందవలసిన దేనా ?

ఛీ ! ఈ తుచ్ఛ ప్రాణములను విడిచెదను. పోయివచ్చెదను. నాతప్పులను మన్నించి నను రక్షింపుఁడు.' అని కడసారి బుద్ధిసాగరుం బ్రార్థించెను.

'దేవా ! ఏల చింతించెదరు ? నన్నేల స్తుతించెదరు ? నావిధిని నేను నెఱవేర్చితిని. కాని యెక్కువ నేనేమియుంజేసి యుండలేదు. సామ్రాజ్యములు నశించుట వృద్ధిం జెందుట ఈశ్వరసంకల్పము ననుసరించియుండును. అదిమనవశముకాదు' అని చెప్పుచుండెను. కాని రామరాజచక్రవర్తి యిఁక వినం



ప్రస్తుతాంధ్రదేశపు పటము. ఇదిమాకొసంగిన కృష్ణాపత్రికాధికారులకు కృతజ్ఞులము.

జాలకపోయెను. ఆతఁడు వేంకటాద్రి తిరుమల రాయల నిరువుర నొకపరి సంస్మరించెను. గతాశుఁడాయెను.

బుద్ధిసాగరుఁడు శోకించెను - శోకించెను. మూర్ఛిల్లెను- కను లల్లే మూసికొనిపోయెను.

నలువది రెండవ ప్రకరణము

ఉప సంహారము

ఉత్కృష్ట సామ్రాజ్యములలో నొక్కటియై శత్రుభీకరమై, విఖ్యాతిం గాంచిన విజయనగరసామ్రాజ్యము నేఁటితో నంతమైనది. జగద్విఖ్యాతమహానగరములలో నొక్కఁడయిన విజయనగర పట్టణ మొక్కపెట్టునఁగూలినది. అట్టి మహానగర మాకాలమున నెందేనిం గలదా? ఆదివ్యభవనములు, ఆప్రాకారములు, ఆ గోపురములు, ఆ నాటకశాలలు, ఆపుస్తక భాండాగారములు, అన్నియుం దురకలచే నాశముచేయంబడెను. హిందూ సుందరీ మణులం జెఱపెట్టవలయునని తురకలందుఁ బ్రవేశించిరి. కాని, యొక్క సుందరియు వారికిఁ జిక్కలేదు. కొంద ఱాత్మహత్య చేసికొనిరి. మఱి కొందఱగ్నిగుండములంబడిరి. గోల్కొండ నవాబు విజయనగరముం బ్రవేశించిన తరువాత జగన్మోహిని కొఱకు ప్రతిభవనమునను, ప్రతివీధిని, ప్రతిచోటను, ఆ మహానగరమున వెదకించెను. కాని యతఁడు విఫలమనోరథుఁడాయెను. అతని కామెజాడయే తెలిసినదికాదు. పాపము! చింతాక్రాంతుఁడై చాలకాలము పరదేశములంగూడ వెదకించెను. కానియంతయు వ్యర్థమాయెను.

పాపము! చక్రధర తారానాథులు మొదటినుండి కష్టపడిరి. తంత్రములంబన్నిరి. రాజ్యలక్ష్మీ లోభులై కుడువ రాని కూళ్ళెల్లంగుడిచిరి. పడరాని పాట్లెల్లంబడిరి. కానివారిశ్రమ మాత్రము పాపము ఫలించినదికాదు! వారు పట్టాభిషేకము నకై యాతురంబడుచుండిరి. నవాబులు దర్బారుచేసిరి. అందు గోల్కొండ నవాబిట్లనెను.

'ఈ యిరువురును గొప్పతంత్రజ్ఞులు. వీరిని నమ్మియుండుట మనకు క్షేమముకానేరదు. ఇందుఁ జక్రధరుఁడు బంధువుఁడై యుండియు రామరాజునకు స్వామి ద్రోహముచేసినవాఁడు. ఇట్టివానిని నమ్మిన మనలనుగూడ రేపిట్లే చేయును. తారా నాథుఁడు కూడ నట్టివాఁడే. కావున వీరి నిరువురను గుండ్లబారు లతో నాశము చేయుటమేలు.'

నవాబు లందఱు దీనికి సమ్మతించిరి. నిండుసభ యెదుట వారిరువురను దుపాకులతోఁగాల్చిరి. ఆ పాపాత్ముల కిట్టి శిక్ష తగదన నెవరు సాహసింతురు?

సమాప్తము

PRINTED AT THE INDIA PRINTING WORKS, MADRAS.

అంటు వ్యాధులు.

ఇందు అంటు వ్యాధులు ఎట్లు వచ్చునదియు, ఏయేవ్యాధు లంటువ్యాధు లనబడునదియు విపులముగా వర్ణింపఁబడినది.

ఇందు పటములు పెక్కులు గలవు.

అంటు వ్యాధులకు మన దురాచారములే కారణములని నిరూపింపబడినది.

ఈ గ్రంథమును పల్లెటూరులోని ప్రతి వారును తప్పక పఠించవలయును.

ఇయ్యది శస్త్ర శాస్త్ర, వైద్యశాస్త్ర విద్యావిశారదులగు

డాక్టరు ఆచంట లక్ష్మీపతి

బి. ఏ. ఎం. బి. సి. ఎం., గారిచే

మిక్కిలి సులభశైలిలో వ్రాయబడినది.

ఈ గ్రంథమును విజ్ఞానచంద్రికా పరిషత్తు వారీ సంవత్సరము పఠనీయ గ్రంథముగా నేర్పఱచి యున్నారు.

చిరునామా :— వెల ౦-౮-౦

మేనేజరు,

విజ్ఞానచంద్రికా బుక్కు డిపో.

ఆంధ్ర ప్రచారిణీ గ్రంథ నిలయము

	చందాదారులకు			ఇతరులకు.		
1. దుర్గేశనందని	1	0	0	1	12	0
2. వసుమతీవసంతము	1	0	0	1	8	0
3. లలితచంద్రహాసము	0	10	0	0	14	0
4. మృణ్మయి	1	0	0	1	5	0
5. సీతారామ	1	0	0	1	8	0
6. నూర్జహాను	1	0	0	1	8	0
7. రాజసింహ	1	0	0	1	8	0
8. మాధవీలత	1	0	0	1	5	0
9. మృణాలిని	1	0	0	1	5	0
10. మనోరమ	1	0	0	1	5	0
11. దురదృష్టవంతులు	1	0	0	1	8	0
12. విషవృక్షము	1	0	0	1	5	0
అనుబంధములు						
1. రాధారాణి	0	4	0	0	4	0
2. యుగళాంగుళీయకము	0	8	0	0	3	0
3. సాధన	0	5	0	0	7	0
4. ప్రభావతి	0	2	0	0	3	0
5. మాలతి	0	1	6	0	2	0
6. కమలాకాంతుఁడు	0	1	6	0	2	0
7. లీల	0	8	0	0	4	0
8. ఇందిర	0	8	0	0	4	0
9. హారావళి (పద్యములు)	0	8	0	0	4	0
10. పరిమళ	0	6	0	0	8	0
11. కోహినూరు	0	6	0	0	8	0
12. ఉన్మాదిని	0	2	0	0	8	0
13. నీరద	0	5	0	0	7	0

చిరునామా:—సెక్రటెరీ, ఆంధ్రప్రచారిణీ గ్రంథనిలయము,

నిడదవోలు, కృష్ణాజిల్లా.

'THE TELUGU ENCYCLOPÆDIA.

ఆంధ్ర విజ్ఞాన సర్వస్వము

ముఖ్య సంపాదకుఁడు: కే. వి. లక్ష్మణరావు, ఎం. ఏ.

౧౯౧౩ సం॥ జూలై మొదలు డబిల్ క్రౌన్ ౮ ఆకారమున నెలకు ౧౦౦ పుటల వంతున ఈ 'విజ్ఞాన సర్వస్వము' వెలువడు చున్నది. మీకు సాధారణముగ నేవిషయమును గూర్చి తెలియవలె నన్నను ఈగ్రంథమును ద్రిప్పినచాలును.

దేశముల చరిత్రలు, మహా పురుషుల జీవితములు, జంతు జీవ పదార్థవిజ్ఞాన రసాయన మొదలగు సర్వ ప్రకృతి శాస్త్రములును వానిలోని ముఖ్యవిషయములును, వేదవేదాంగ పురాణేతిహాస విషయములును, వడ్రంగము, కమ్మరము, పింగాణీ, నేఁత మున్నగు కర్మల విషయములును, శిల్పము గానవిద్య మున్నగు కళావిద్యలును, వైద్యము 'లా' మున్నగు లౌకిక విషయములును, అవి యివి యననేల? పాకశాస్త్ర విషయములతోఁ గూడ అన్ని విషయములును అకారాదిగ నీ విపులగ్రంథమందు వర్ణింపఁబడును. విషయములు బోధపడుటకు పటము లనేకములు గూర్పఁబడును.

దీనికి చందా సంవత్సరమునకు పది రూపాయలు. దీనిని రెండుభాగములుగ ఆరుమాసముల కొకపర్యాయము వసూలుచేసికొందుము. ప్రథమసంచిక నంపి మొదటి ఆరు నెలల చందాక్రింద అయిదు రూపాయలు వసూలుచేసికొనగలము. ఐదుసంచికలు వెలువడినవి.

తెలుఁగు ఎన్సైక్లోపీడియా ఆఫీసు,
చింతాద్రిపేట, మద్రాసు.

ఆంధ్రసాహిత్యపరిషత్తు

కార్యస్థానము.

2/7 హారిస్‌రోడ్డు-పుదుపేట,

చెన్నపురి

<u>పరిషదుద్దేశ్యములు:</u>—ఆంధ్రశబ్దములకు సలక్ష్యవ్యుత్పత్తికముగ విపులనిఘంటువు రచించుట, తెలుఁగు భాష కితరభాషలతోఁగల సంబంధమును దెలుపుచు భాషాతత్త్వమును నిరూపించు లక్షణశాస్త్రమును రచించుట, ఆంధ్రదేశపూర్వవృత్తాంతమును బ్రమాణపూర్వకముగా నిరూపించుట, శాస్త్రపారిభాషికపదముల నిర్ణయించుట, నూతనగ్రంథరచనకు సాహాయ్యమొనర్చుట, భాషావిషయములఁ జర్చించుటకుఁ బత్రిక నొకదానిని బ్రకటించుట, సమగ్రముగ పుస్తకభాండాగారము నేర్పఱచుట, ఇత్యాదివిధముల నాంధ్రభాషా వాఙ్మయాభివృద్ధికై యత్నించుట, పరిషత్తుయొక్క యుద్దేశ్యములు.

చందాల నిర్ణయము

1. ఉద్ధారకులకు	రు.	5000.
2. పోషకులకు	,,	1000.
8. యావజ్జీవసభ్యులకు	,,	100.
4. సాధారణసభ్యులకు సంవత్సరమునకు	,,	6.

పరిషత్సభ్యులు పత్రికకు వేఱుగాఁ జందా నియ్యనక్కఱలేదు.

సభ్యులు కాఁగోరువారు కార్యదర్శులపేర వ్రాసి పరిషన్నిబంధనలఁ దెప్పించుకొనవచ్చును.

పు. నాగభూషణము, ఎం.ఏ. బి.ఎల్.

నె. పట్టాభిరామరావు, బి.ఏ.

ఆ. లక్ష్మీపతి, బి.ఏ. ఎం. బి. సి. ఎం.

కార్యదర్శులు.

శ్రీయుత కట్టమంచి రామలింగారెడ్డి ఎం. ఏ. గారి గ్రంథములు

అర్థ శాస్త్రము

ప్రథమ భాగము-ప్రథమ సంపుటము.

'ధనమూల మిదమ్ జగత్తు' నిగదా ప్రపంచ సిద్ధాంతము! దేశాభివృద్ధి ఆయా దేశములయొక్క ఆర్థికస్థితుల ననుసరించి యుండును. 'ఆర్థిక స్థితియనగా నెట్టిది? అర్థోత్పత్తికి దగిన సాధనములెవ్వి? ఇతర దేశములలో ఆర్థికస్థితి ఎట్లున్నది?' అను విషయములను గూర్చియు, అర్థాభ్యుదయమునకు సంబంధించిన దిగుమతులు, ఎగుమతులను గూర్చియు నిందు విపులముగా జర్చింపబడియున్నది. విషయము శాస్త్రీయమై మన దేశీయులకు నూతనమైనను, శైలి మనోహరమై, మన దేశమునకు సంబంధించిన విషయములను స్పష్టమగునట్లు దృష్టాంత పూర్వకముగా వివరింపబడియున్నది. దేశాభ్యుదయమును గోరు వారందఱును తప్పక చదివి లాభము నందవలయును. వెల ౧-౮-౦

ప్రథమ భాగము-ద్వితీయ సంపుటము.

ఇందు వృత్తుల పరిణామము, ఆధునికవృత్తి నిర్మాణములందలి సామాన్య లక్షణములు, శ్రమ విశ్లేషములు, న్యాయతత్త్వము, క్షోభలు, సంభూయ సముత్థానములు, స్పర్థ మొదలగు మహత్తర విషయములనుగూర్చి విపులముగా జర్చింపబడి యున్నది. మనపాలకుల రాజ్యమగు బ్రిటీషు దేశమునందు నగుటున సంవత్సరమునకు ప్రతివాడును రు. 495 లు

సంపాదించుచున్నాడు. మన దేశమందన్ననో సాలుకు 27-0-0! అనగా ఒక్కొక్కనికి దినమునకు ఒక అణా రెండు పైసల వరుంబడి! పసిబాలునికైన ఒక్కపూట, అర్థకడుపైన నిండునా? కాన విద్యార్థికులందఱును అర్థశాస్త్రమును పఠించి, అర్థోత్పత్తి కనువగు మార్గముల దెలిసికొన వలయును.

'క॥ నరులార! మీకు మీతర
తరముల వారికిని భారత భువికిని శుభం
బరసియ తెగించి వ్రాసితిఁ
బరుషములైనను గణింపవలయువిషయముల్'

ఈగ్రంథమొక నవలవలె నుండును. మన యభివృద్ధికి ప్రతి బంధకములగు పెక్కు దురాచారము లిందు ఖండింపబడియున్నవి. వెల ౧-౪-౦.

మండలి వారి చరిత్రవిషయిక నవలలు.

రాణీ సంయుక్త

వీర రసభరితము! దేశాభిమానపూరితము! శ్రీ విక్టోరియా చక్రవర్తిగారి కంకిత మీయబడినది. ఇప్పటికి మూడు కూర్పులైనది. అరువేల గ్రంథములమ్ముడుబోయినవి. దీని ప్రాశస్త్యమందఱుకు తెలిసినదే గనుక వర్ణింపబనిలేదు. వెల ౦-౧౨-౦.

మేనేజరు. విజ్ఞానచంద్రికా, చింతాద్రిపేట-మద్రాసు.

ఆంధ్ర భాషాభివర్ధనీ ప్రచురములు.

దేశాభ్యుదయమున కావశ్యకమగువిషయములందెల్లఁ బరిశ్రమ జరుగుచున్న యిక్కాలమున భాషాభివృద్ధి కగ్రస్థానమిచ్చుట ప్రధానమైయున్నది. సంఘముయొక్క సర్వావస్థలయందును, దేశముయొక్క అన్ని భాగములయందును, విజ్ఞానము ప్రచురింపఁ జేయుటకు భాషాసేవయే ముఖ్యసాధనము. సనాతనాధునికేతిహాసములు, ప్రకృతిశాస్త్రములు, అన్యదేశాదర్శనిక గ్రంథములు, మహాపురుష జీవితములును, గణితశాస్త్రములు, రాజనీతిశాస్త్రములు, ఆర్థికశాస్త్రములు, వృత్తులును, పరిశ్రమలును, వాణిజ్యమును నడుపు విధములు తెల్పు గ్రంథములు, నవలలు లేని లోపములను ఆంధ్రభాషాభివర్ధనీ సంఘము నివారింపఁ బ్రయత్నించుచున్నది. ఈ కంపెని మూలధనము రూ. 10,000.

2. భారతధర్మ దర్శనము.

నిర్మలదేశానురాగమును ప్రబోధించు పద్యకావ్యము. సుప్రసిద్ధుఁడగు నొక యాధునికకవివరునిచే మృదుమధురముగ గానముచేయఁబడిన 199 పద్యము లిందుగలవు. వెల రూ. 0-2-0. శాశ్వత చందాదారులకు రూ. 0-1-6

3. పీష్వా-నారాయణరావు కథ.

గ్రంథకర్త. వి. రామదాసుపంతులుగారు, బి.ఏ., బి.ఎల్. హైకోర్టు వకీలు. ద్వితీయముద్రణము. మూఁడు చిత్రపటములుగలవు. వెల, రూ. 0-2-0. చందాదారులకు రూ. 0-1-6

8. స్వాతంత్ర్య దర్శనము.

గ్రంథకర్త:—దుగ్గిరాల-రామమూర్తిపంతులుగారు, బి.ఏ., ఎల్. టి.

జాన్ స్టూఆర్టు మిల్లు అను ఆంగ్లేయ పండితోత్తముని లిబర్టీ అను సుప్రసిద్ధ గ్రంథముయొక్క భాషాంతరీకరణము. మనోవాక్స్వాతంత్ర్యము, వ్యక్తిస్వాతంత్ర్యము, స్వాతంత్ర్యపరిమితి మొదలగు సాంఘికశాస్త్రసిద్ధాంతము లీగ్రంథమునందు చరిత్రోదంతములతోడ విమర్శింపఁబడినవి. కాలికో కవరు 175 పుటలు. రూ. 0-12-0 చందాదారులకు రూ. 0-7-0.

9. మహారాష్ట్ర చరిత్ర.

ఈ ప్రశస్త రాష్ట్ర నిర్మాణముయొక్కయు, ప్రవర్తనముయొక్కయు, క్షీణదశయొక్కయు, కారణములు సహేతుకములుగ చర్చింపఁబడి యున్నవి. మహారాష్ట్ర నిర్మాణకర్తల దివ్యచరిత్రములే గాక, శివాజీ, సంభాజీ రామదాసస్వామి, అహల్యాబాయి, మొదలగువారి 22 చిత్రపటములతోడను, భరతవర్షపు పెద్దపటముతోడను, రాజనీతి విచారణలతోడను, నీగ్రంథము విరాజిల్లుచున్నది. శైలి సులభము. 500 పుటలు. ప్రశస్తమగు కాలికో బైండు. వెల రూ. 2-4-0. చందాదారులకు, రూ. 1-14-0.

10. ఆంగ్లేయ రాజ్యాంగ నిర్మాణ చరిత్ర.

గ్రంథకర్త:—గోటేటి-కనకరాజు పంతులుగారు, బి. ఏ., బి. ఎల్.,

ప్రాచీనవృత్తాంతము, విదేశరాజుల పరిపాలనము, స్వాతంత్ర్యనిర్ణయ మహాశాసనము, నిరంకుశ ప్రభుత్వమునకు పార్లమెంటునకు పోరాటము, ప్రజా ప్రభుత్వము, అమెరికా యుద్ధము, శిల్పకళల ప్రాభవము, పార్లమెంటు సంస్కారము, విక్టోరియా మహారాజ్ఞి, కాలనీలు, హిందూదేశము, స్వరాజ్యము మొదలగు విషయములు గలిగి సుబోధకమైయున్నది. శైలి మృదుమధురము. ఇందు 6 చిత్రపటములు, 2 దేశపటములును గలవు, 800 పుటలు. ప్రశస్తముగు కాలికో బైండు వెల, రూ. 1-4-0. చందాదారులకు వెల రూ. 0-12-0.

11. ఆరోగ్యశాస్త్రము.

గ్రంథకర్త:—డాక్టరు. భో. పట్టాభి సీతారామయ్యగారు,

బి. ఏ. యం. బి. సి. యం.

ఆరోగ్యమును గాపాడుకొన గోరువారెల్లరు ఈగ్రంథమును తప్పక చదువవలెను. ఇందు వాయువు, జలము, ఆహారము, గృహనిర్మాణము, మశూచి, మొదలగు అనేకవిషయములనుగూర్చి అనుదిన మారోగ్యరక్షణమునకు మనము గమనింపవలసిన సూత్రములు సులభముగా బోధపడులాగున వర్ణింపబడినవి. ఈగ్రంథము వెల, రూ. 1-4-0. చందాదారులకు, 0-10-0.

12. అశోక చరిత్ర.

గ్రంథకర్త:— భేతపూడి-లక్ష్మీకాంతరావు పంతులుగారు.

ఇందు బౌద్ధధర్మ విజృంభణకాలమున హిందూదేశౌన్నత్యమును, అశోకుని రాజ్యవైభవమును, బౌద్ధధర్మవ్యాపకమును మిగుల రమణీయముగ నీ గ్రంథమునందు వర్ణింపఁబడినవి. 8 చిత్రపటములును, 1 అశోకుని రాజ్యమును దెలుపు హిందూదేశపు పెద్దపటమును గలవు. ప్రశస్తమైన క్యాలికో బైండు చేయఁబడినది. 330 పుటలు 1-4-0. చందాదారులకు 0-13-0.

13. ప్రభావతి.

గ్రంథకర్త:— గాడె. జగన్నాథ స్వామిగారు.

ఈ నవల జగద్విఖ్యాత యశుఁడగు శివాజి మహారాజును గురించి వ్రాయఁబడినది. కథాచమత్కారము మద్భుతము. భావమృదుమధురము. క్యాలికో బైండింగు చేయఁబడినది. చందాదారులకు, 0-12-0. ఇతరులకు రూ. 1-4-0.

14. పశుశాస్త్రము.

హిందూదేశములోని పశువృద్ధికి గావలసిన ప్రధానవిషయములును, వాని యావశ్యకతను గూర్చియు, ఏయే పదార్థము లెంతవరకు పశువులు భుజింపవలెనో ఆ వివరమున్ను యిందు విపులముగా వర్ణింపబడియున్నది. పశువుల రోగములు వానికి చికిత్సలు యిందు వర్ణింప బడియున్నది. ఆంధ్రదేశములోని ప్రతిరైతున్ను తప్పక చదువవలెను. వెల 0-10-0. చందాదారులకు 0-5-0.

15. చీనాదేశ చరిత్ర.

చీనావారి ప్రాచీన చరిత్ర జ్ఞానమునకు సహాయకారిగ నుండుటయే గాక చీనావారి శాస్త్రానురక్తియు కల్పనాకుశలతయు కళానిపుణతయు ఆసియాఖండవాసు లెల్లరచేతను తెలిసికొనదగినవి. పాశ్చాత్యులను విస్మయభ్రాంతులనుగా జేయుచు 40 కోట్లప్రజలు గలిగి ప్రజాస్వామికము నెలకొల్పగలిగిన చీనాదేశీయుల విజృంభణ మతిమనోహరముగను చిత్తసంస్కారముగనుండునని వేరుగ జెప్పనవసరము లేదు. కాలికో బైండు. 330 పుటలు చిత్రపటములతో విరాజిల్లుచున్నది. వెల, 1-4-0. చందాదారులకు 0-13-0.

16. రాజ్యాంగ తంత్రము.

గ్రంథకర్త:—వల్లూరి సూర్యనారాయణరావు పంతులు గారు,
బి. ఏ., బి. ఎల్., ఎల్. టి.

ఈ ప్రథమభాగమున బాశ్చాత్యుల పరిపాలనాపద్ధతు లెల్లరకు సుబోధకం బగునట్లు వర్ణింపఁబడినవి. క్యాలికో బైండు. చందాదారులకు 0-12-0. ఇతరులకు 1-0-0.

17. కమలాకుమారి (నవల).

బాలకవి పారనంది వేంకటరమణమూర్తిగారిచే వ్రాయఁబడినది.

తయారగుచున్నవి.

(1) రాజ్యాంగ తంత్రము. రెండవభాగము. (2) మహారాష్ట్ర చరిత్ర రెండవభాగము. (3) ఔరంగజేబు చరిత్ర.

N. B. మా శాశ్వత చందాదారులకు 100 పుటలు పోస్టేజిగాక రూ. 0-4-0 చొప్పున నిచ్చుచుందుము. రూ. 0-4-0 ప్రవేశ కట్నము చెల్లింపవలయును. దరఖాస్తులు చేయువారు వివరముగ విలాసము వ్రాయవలయును. చందాదారులను చేర్చు యేజంట్లకు మంచికమీషన్ యీయఁబడును.

మేనేజరు ఆంధ్రభాషాభివర్ధనీ సంఘము, మచిలీపట్టణం.

తెలుగు లా జర్నల్.

ఇదియొక మాసపత్రిక. ఇందులో లావర్తమానములు, చట్టములు, హైకోర్టుయొక్క, సివిల్ క్రిమినల్ తీర్పుల సంగ్రహములున్ను, ప్రీవి కౌంసిలు తీర్పులున్ను, చట్టనిర్మాణ సభలలోని చర్చలున్ను ప్రచురింపబడును. దీనిని చదువువారికి వ్యవహారజ్ఞానము చక్కగా కలుగును. ఈ పత్రిక ఇంగ్లీషు భాష తెలియని ప్లీడరు గుమస్తాలకును, ప్రైవేటు వకీళ్లకును, గ్రామోద్యోగస్థులకును, చాల నుపయోగము. చందా సంవత్సరమునకు రూ. 3-0-0. అర్ధ సంవత్సరమునకు 1-12-0. విడిప్రతిక రూ. 0-5-0 లు.

చిరునామా:—తురుగా-పురుషోత్తం పంతులు,
ప్లీడరు అండు ఎడిటరు, తెలుగు లా జర్నలు, మచిలీపట్టణము.

విజ్ఞానచంద్రికా గ్రంథమాల.

మౌంటురోడ్డు మద్రాసు.

ఈ 3 గ్రం[illegible]లను గవర్నమెంటువారు పఠనీయములుగా నుంచుట కనుమతి నిచ్చియున్నారు. 21-10-13 జీ. 565 ఫోర్టుసెంటుజార్జిగెజటు.

1. రాణీసంయుక్త.

జగద్విఖ్యాతమై, నాలుగు నాటకరచనలకు మార్గదర్శకమై, శైలియందును వర్ణనలయందును, కథాచమత్కారమునందును నిరుపమానమై పండితులచేతను, పాఠకులచేతను, పొగడ్తగన్న ఈ అద్భుతనవలను గుఱించి ఎంత వ్రాసినను తనివిదీరదు. దీనింజదివి యిందలి స్వారస్యమును పాఠకులు గ్రహింతురుగాక! గ్రంథకర్త. వేలాల. సుబ్బారావు. 0-12-0లు మాత్రమే.

2. హిందూ మహాయుగము.

ఇది 250 పుటల గొప్పచరిత్ర గ్రంథము. హిందూదేశ కథాసంగ్రహముయొక్క మొదటిభాగము. మనపూర్వుల రాజ్యవిస్తారంబును, అప్రతిమశౌర్యమును, అకలంక స్వదేశభక్తియు, తెలిసికొనగోరువారీగ్రంథమును తప్పక చదువవలయును. అత్యంత పురాతనకాలమునుండి మహమ్మదీయుల దండయాత్రవరకు గల చరిత్రమంతయు సవిస్తరముగా వర్ణింపఁబడినది.

బుద్ధ, అశోక, కనిష్క, కాళిదాస, శ్రీహర్ష, చంద్రగుప్త, భవభూతి నన్నయ, తిక్కనమొదలయిన పవిత్ర జీవితములు శ్రద్ధతో వ్రాయఁబడినవి.

ఇది యింతవరకు ఐదుకూర్పులుపడి యెంతో జనసమ్మతమును వడసియున్నది. ఇట్టిది తెలుఁగులో లేదు. అనేక పరీక్షలకును, పాఠశాలలయందును పఠనీయముగ నియమించియున్నారు. నియమించుచున్నారు. గ్రంథకర్త. కే. వి. లక్ష్మణరావు, ఎం. ఎ. వెల రు. 1-0-0 మాత్రమే.

3. పదార్థ విజ్ఞానశాస్త్రము.

దీని నింగ్లీషులో ఫిజిక్సు అనెదరు. ఇది గొప్పశాస్త్రీయ గ్రంథము ఇందనేక యపూర్వవిషయములు వర్ణింపఁబడినవి. పాఠశాలలలోని 1, 2, 3 ఫారములకును ట్రైనింగు స్కూళ్ళకును అనుకూలముగ నుండునట్లు వ్రాయబడినది. వెల 0-12-0 లు. గ్రంథకర్త. ఎం. సాంబశివరావు, బి.ఏ. ఎల్.టి.

(ఈ 4 గ్రంథములు పుస్తక భాండారములయందుంచుటకు గవర్నమెంటువారు సమ్మతి నిచ్చియున్నారు. 21-10-1913 పేజి 581 ఫోర్టు సెంటుజార్జి గెజటు.) రావుబహదూరు క. వీరేశలింగమువారి

1. స్వీయచరిత్రము.

ఆంధ్రవాఙ్మయమున నిది క్రొత్తరచన. నవలవలె మనోజ్ఞముగా పంతులుగారి చరిత్ర విరచింపఁబడియున్నది. వెల రు 1-8-0

2 రసాయన శాస్త్రము.

దీనిని కెమిస్ట్రీ యందురు. ప్రకృతిశాస్త్రజ్ఞానాభివృద్ధి కిది మిగుల సహాయకారి. పటములుగలవు. వెల 1-4-0.

3. విమలాదేవి.

విచిత్రమైన చరిత్ర విషయకనవల. రంగులపటములు కలవు. చదువ మొదలిడిన ముగించునదనుక పుస్తకము క్రింద పెట్టరు. వెల 1-2-0.

4. కలరా

ఇది యమూల్యమైన వైద్యగ్రంథము దీనిని బాగుగ పఠించి యందలి విషయములను గమనించినయెడల ఈ వ్యాధినుండి భయపడవలసిన యవసరము లేదు. మందులు, పథ్యపానీయములు వివరింపఁబడినవి. వెల 0-6-0లు.

మహమ్మదీయమహాయుగము.	1	12	చలిజ్వరము (Malaria)	0	7
ఆబ్రహాములింకను.	0	12	అర్థశాస్త్రము.	1	8
భౌతికశాస్త్రము.	1	8	ఆంధ్రులచరిత్రము (2 వ భా)	1	8
జంతుశాస్త్రము.	0	9	మహాపురుషులజీవితచరిత్రములు	1	4
వృక్షశాస్త్రము.	0	7	వ్యవసాయశాస్త్రము.(1వభా.)	1	4
శారీరశాస్త్రము. ఆరోగ్యబోధిని }	0	11	డిటో (2 వ భా)	1	8
			రాయచూరుయుద్ధము (నవల)	1	4
భౌతికశాస్త్రప్రథమపాఠములు	0	10	విజయనగర సామ్రాజ్యము.	1	4
ఢిల్లీదర్బారు.	1	8	పాతాళభైరవి.	1	4
చంద్రగుప్తచక్రవర్తి	0	12	స్వీయచరిత్ర 2 వ భాగము.	1	10

చిరునామా:— ఆ. లక్ష్మీపతి, బి. ఏ., ఎం. బి., సి. ఎం.

మేనేజరు—విజ్ఞానచంద్రిక, మవుంటురోడ్డు మదరాసు.

వ్యవసాయశాస్త్రము

శాస్త్రీయపద్ధతులమీద తెలుఁగులో వ్రాయఁబడిన గ్రంథ మిది ...టియె. రెండు భాగములు సిద్ధమయినవి. రెండు భాగములలో ...దల రూపాయల విలువగల పుస్తకములలోని విషయములు సంగ్ర... సులభశైలిని వ్రాయఁబడినవి. సుబోధకముగ నుండుటకై యనేక ...లను చేర్చియున్నాము. వ్యవసాయాభివృద్ధికిని, దేశముయొక్క ...వంతమునకును పాటుపడువారు దీనినిగొని లాభము పొందుదురని ...ంచుచున్నాము.

గ్రంథకర్త పిఠాపుర సంస్థానములో వ్యవసాయ శాఖాధ్యక్షుఁడుగా ... గోటేటిజోగిరాజు పంతులుగారు. మొదటి భాగము వెల రు. 4–0 రెండవ భాగము వెల రు. 1–8–0

అర్థశాస్త్రము

దేశముయొక్క నిజస్థితిని, రాజకీయస్థితిని తెలిసికొనగోరు వారికీ ...మే శరణ్యము. విఖ్యాత పండితవర్యులగు క. రామలింగా రెడ్డి, ... గారిచే వ్రాయబడినది. మొదటి భాగము వెల 1–8–0

మహాపురుషుల జీవిత చరిత్రలు.

ప్రపంచమున మనుజులెక్కువగా పఠించవలసినవి మహాపురుషుల ...నచరిత్రములు. అవి మనభాషయం దట్టివి మిగుల తక్కువగా నున్నవి. ...నచరిత్ర పఠనముచే పాశ్చాత్యదేశములో గొప్ప గొప్పవారు పుట్టి ...రు. దేశమునకు మహోపకారము చేసినారు. స్మయిల్సువంటి గ్రంథ ...ర్తలకు సామగ్రి దొరకినది. ఈ మహోద్దేశముతోనే మీ గ్రంథమును ...మరించియున్నాము. ఇందు ప్లూటార్కు వర్ణిత చరిత్రలును, బెంజమిను ఫ్రాంక్లిను చరిత్రయుగలవు. ప్లూటార్కు మహాకవికి పాశ్చాత్యదేశము... చాల మన్ననగలదు. ఫ్రాంక్లిను యోగ్యత లోకవిదితము. కావున గ్రంథవిషయ గౌరవమునుగూర్చి వివరింపవలసిన పనిలేదు. వెల రు. 1–4–0

గ్రంథకర్త వ. శ్రీనివాసరావు, బి. ఏ,

డాక్టరు ఆ. లక్ష్మీపతిగారు, బి. ఏ., ఎం.బి.సి.ఎం. మేనేజరు విజ్ఞాన చంద్రికామండలి మౌంటురోడు—మద్రాసు. ఆస్త్రి వ్రాసికొనవలెను.